www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | బుధవారం 29, అక్టోబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 161 | పేజీలు: 08 | వెల: 5/

## ఎఐ టెక్నాలజీతో అప్రమత్తం

- డీప్‌ఫేక్ మోసాలతో జాగ్రత్త
- సేఫ్‌వర్డ్ టెక్నిక్ సూచించిన సిపి సజ్జన్నార్



హైదరాబాద్,అక్టోబర్28(వార్త వేదిక సూర్య): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు మన జీవితంలో కీలకంగా మారింది. ఈ టెక్నాలజీ ఎంత శక్తివంతమైందో, అంతే ప్రమాదకరంగా కూడా మారుతోంది. ముఖ్యంగా డీప్ ఫేక్ టెక్నాలజీ ద్వారా మన ముఖం, మన గొంతును కూడా కచ్చితంగా నకిలీగా సృష్టించడం సాధ్యమైంది. ఇప్పుడు ఎవరికైనా మీ వీడియో లేదా వాయిస్‌ను వాడి, మీరు మాట్లాడుతున్నట్టుగా నకిలీ సందేశాలు పంపడం, వీడియోలు

మిగతా 2లో..




## "ఏరో-ఇంజిన్" రాజధానిగా తెలంగాణ

- 2030 నాటికి తీర్చిదిద్దేలా సమగ్ర "రోడ్ మ్యాప్"
- ఇక్కడి నుంచే ఎయిర్‌బస్, బోయింగ్ సంస్థలకు "ఏరో ఇంజిన్ రొటేటివ్ కాంపోనెంట్స్"
- రూ.425 కోట్ల పెట్టుబడి... 500 మందికి కొత్తగా ఉద్యోగాలు
- ఆదిభట్ల "న్యూ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,అక్టోబర్28 (వార్త వేదిక సూర్య): 2030 నాటికి తెలంగాణను దేశ "ఏరో-ఇంజిన్" రాజధానిగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనకు అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ ఏరో సంస్థలు రాష్ట్రంలో కొత్తగా పెట్టుబడులు పెట్టేలా సమగ్ర "రోడ్ మ్యాప్"ను సిద్ధం చేస్తున్నామన్నారు. "టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్", "సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్" సంయుక్తంగా రూ.425 కోట్ల పెట్టుబడితో ఆదిభట్లలో ఏర్పాటు చేసిన "ఏరో ఇంజిన్ రొటేటివ్ కాంపోనెంట్స్" న్యూ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని మంగళవారం హైటెక్ సిటీలోని ఐటీసీ కోహినూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వర్చువల్‌గా ఆయన ప్రారంభించారు. గ్లోబల్ "ఏరోస్పేస్-డిఫెన్స్ - స్పేస్" హబ్ గా తెలంగాణ ను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. హైదరాబాద్ అంటే కేవలం "సిటీ ఆఫ్ పెరల్స్" మాత్రమే కాదని, ప్రొపల్షన్, ప్రెసిషన్, ప్రోగ్రెస్ నగరంగా మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగాల ఎగుమతులు 2023-24లో రూ.15,900 కోట్లుండగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి 9 నెలల్లోనే ?30,742 కోట్లకు పెరిగాయన్నారు. ఇవి కేవలం అంకెలు మాత్రమే కాదని, తమ ప్రభుత్వ హయాంలో ఈ రంగం సాధించిన వృద్ధి రేటుకు నిదర్శనమన్నారు. ఈ "న్యూమాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ"లో ఎయిర్ బస్, బోయింగ్ సంస్థలు లీప్ ఇంజిన్ల తయారీలో వినియోగించే బేరింగ్ హౌసింగ్ (స్టేషనరీ కాంపోనెంట్),లో

మిగతా 2లో..

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

- టిక్కెట్ల రేట్లలో కార్మిక సంక్షేమం కోసం 20శాతం
- ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ప్రత్యేక స్కూలు
- ఆస్కార్ స్థాయికి సినీ పరిశ్రమను తీసుకెళ్లిన ఘనత మీదే
- సినీకార్మిక సంఘం సన్మాన సభలో సీఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్,అక్టోబర్28 (వార్త వేదిక సూర్య): ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని

మిగతా 2లో..



## తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

- 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు
- చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్,అక్టోబర్28(వార్త వేదిక సూర్య): తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేం దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

మిగతా 2లో..

## హైదరాబాద్ అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించండి

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఉధృత ప్రచారం
- పాదయాత్రలతో ఓటర్ల దగ్గరకు నేతలు
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు నేతృత్వంలో మాస్ క్యాంపెయిన్
- పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై విమర్శలు
- జూబ్లిహిల్స్ అభివృద్ధికి హామీలు



హైదరాబాద్,అక్టోబర్28(వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రచారాన్ని ముమ్మరం చేసింది. మంగళవారం నియోజక వర్గంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు నేతృత్వంలో 'మాస్ కాంపెయిన్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నేతలు ప్రతి ఓటరునూ కలుసుకుని ఓట్లు అభ్యర్థించేలా పాదయాత్రలు ఘనంగా నిర్వహించారు. ఎన్ రామచంద్రరావు ఎర్రగడ్డ డివిజన్‌లో

మిగతా 2లో..



## కేసులు నిజమైతే హైదరాబాద్ వీడుతా..

- లేదంటే కెటిఆర్, హరీష్ రావు వీడుతారా
- జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ సవాల్

హైదరాబాద్,అక్టోబర్28(వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు నడుస్తున్నాయి. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌పై బీఆర్ఎస్ నేతలు సంచలన ఆరోపణలు చేశారు. దీనికి ప్రతిగా నవీన్ యాదవ్

మిగతా 2లో..



## మావోయిస్టులకు భారీ దెబ్బ పలువురు అగ్రనేతల లొంగుబాటు

- డిజిపి శివధర్ ఎదుట లొంగిపోయిన నేతలు
- పుల్లూరి ప్రసాద్ రావు, బండిప్రకాశ్‌లో లొంగుబాటు
- లొంగిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న డిజిపి

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు అజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబెర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్ ప్రభాతలపై రూ.20 లక్షలు రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు

మిగతా 2లో..

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- 8వ వేతన సవరణ కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

న్యూఢిల్లీ,అక్టోబర్28(వార్త వేదిక సూర్య): కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. కోటీ పదిహేను లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల, పింఛనుదారుల.. జీతాలు, పింఛన్లు పెంచేందుకు వీలుగా 8వ వేతన



కమిషన్‌కు కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రంజన దేశాయ్ ఈ పే కమిషన్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు. ప్రస్తుత 7వ వేతన సవరణ సంఘం కాలపరిమితి 2026తో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ తర్వాత కొత్త వేతన సవరణ అమలు చేయడానికి వీలుగా 8వ పే కమిషన్‌ను

మిగతా 2లో..



## దూసుకు వస్తున్న మొంథా తుఫాన్

- కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో భారీగా ఈదురుగాలులు
- గంటకు 90 నుంచి వంద కి.మీ. వేగంతో ప్రచండగాలులు

విశాఖపట్నం,అక్టోబర్28(వార్త వేదిక సూర్య): బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తీవ్ర తుపానుగా బలపడింది. ఈ మేరకు విశాఖలోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటకు 15 కి.మీ వేగంతో ఉత్తర వాయవ్య దిశగా తుపాను కదిలిందని తెలిపింది. ప్రస్తుతం మచిలీపట్నానికి 190 కి.మీ, కాకినాడకు 270కి.మీ, విశాఖపట్నానికి 340 కి.మీ దూరంలో తుపాను కేంద్రీకృతమైనట్లు వాతావరణ కేంద్రం

మిగతా 2లో..



## బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

- అధికారంలోకి రాగానే అమలు
- బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర విడుదల
- మహాఘట్‌బంధన్ మేనిఫెస్టో విడుదలలో తేజస్వి

పాట్నా,అక్టోబర్28(వార్త వేదిక సూర్య): బిహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను విపక్ష మహాగట్‌బంధన్ మంగళవారం నాడు విడుదల చేసింది. 'బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర'అనే టైటిల్‌తో ఆర్జేడీ నేత, కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. 'నూతన, అభివృద్ధి చెందిన బిహార్' తమ విజన్ అంటూ ప్రకటించింది.

మిగతా 2లో..



## హరీష్‌రావుకు పితృవియోగం

తండ్రి సత్యనారాయణ కన్నుమూత

- బావకు నివాళి అర్పించి.. అక్కను ఓదార్చిన కెసిఆర్
- కెటిఆర్, బిఆర్ఎస్ నేతల నివాళి
- మంత్రులు పోన్నం తదితరుల నివాళి
- సంతాపం తెలిపిన సీఎం రేవంత్, వైఎస్ జగన్

హైదరాబాద్,(వార్తవేదిక సూర్య): సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఇంట విషాదం నెలకొంది. హరీశ్ తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. హరీశ్‌రావుకు పితృవియోగంపై

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ఎఐ టెక్నాలజీతో అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

తయారు చేయడం లేదా కాల్స్ చేయడం సాధ్యమవుతోంది. దీంతో వ్యక్తిగత, ఆర్థిక మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. తాజాగా పలు దేశాల్లోనే కాకుండా మన దేశంలో కూడా డీప్‌ఫేక్ ఆధారంగా మోసాలు జరుగుతున్నాయి. కొంతమంది మోసగాళ్లు మీ స్నేహితులు, బంధువులు, సహచరులు లేదా అధికారులుగా నటిస్తూ డబ్బు లేదా వ్యక్తిగత సమాచారం తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి మోసాలను గుర్తించడం చాలా కష్టంగా మారింది, ఎందుకంటే అవి నిజంగా ఉన్నట్లే కనిపిస్తాయి. ఇలాంటి మోసాల నుంచి రక్షణ పొందేందుకు ఒక సులభమైన కానీ అత్యంత ప్రభావవంతమైన పద్ధతి 'సేఫ్ వర్డ్'. అది మీరు మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా సహచరులతో మాత్రమే పంచుకునే ఒక ప్రత్యేక పదం లేదా సంకేతం. ఏదైనా అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వస్తే, ఆ వ్యక్తి నిజమా కాదా తెలుసుకోవడానికి ఆ 'సేఫ్ వర్డ్' అడగాల్సి ఉంటుంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ ఈ విషయంలో ప్రజలకు హెచ్చరిక చేశారు. ఇలాంటి విషయాల్లో జాగ్రత్త అవసరమని అన్నారు.

సేఫ్ వర్డ్ ఎలా ఉపయోగించాలంటే.. మీకు అత్యంత నమ్మకమైన వారితో ఒక ప్రత్యేక సేఫ్ వర్డ్ నిర్ణయించుకోండి. అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వచ్చినప్పుడు ఆ వర్డ్ అడిగి ధృవీకరించండి. ఆ సేఫ్ వర్డ్‌ను బయట ఎవరితోనూ పంచుకోకండి. బ్యాంక్




వివరాలు, క్షిఖలు లేదా వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకండి. ఎఐ మన జీవితాన్ని సులభతరం చేస్తుంది, కానీ అదే మన భద్రతకు ప్రమాదం కావచ్చు. టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండటం, కొత్త మోసాలపై అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. 'సేఫ్ వర్డ్' వంటి చిన్న జాగ్రత్త ? పెద్ద ప్రమాదాల నుంచి మిమ్మల్ని కాపాడగలదన్నారు. ఇలాంటి మోసాలపై అవగాహన పెంచే ప్రయత్నంగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఎక్స్ లో ఒక హెచ్చరిక పోస్టు చేశారు. ఎఐ టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందుతుందో, అంతే జాగ్రత్త అవసరం అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ భద్రత కోసం 'సేఫ్ వర్డ్' విధానం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఒక చిన్న జాగ్రత్త? పెద్ద మోసాల నుండి కాపాడుతుంది అంటూ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

## "ఏరో-ఇంజిన్" రాజధానిగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రెషర్ టర్బైన్ షాఫ్ట్ (రోటేటివ్‌కాంపోనెంట్) తయారవుతాయన్నారు. ఫలితంగా తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్త మవ్వడంతో పాటు కొత్తగా 500 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. "విమాన ప్రయాణ భవిష్యత్తును నిర్మించాలనుకుంటే – దానిని తెలంగాణలో నిర్మించండి" అని ఈ వేదికగా అంతర్జాతీయ దిగ్గజ ఏరో సంస్థలకు పిలుపునిచ్చారు.

ఇంజిన్స్, కాంపోనెంట్స్, ఎమ్మార్వో, కన్వర్షన్స్, స్పేస్, డ్రోన్స్, డిజిటల్, ఏఐ మాన్యుఫ్యాక్చరింగ్ తదితర రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ సీఈవో, ఎండీ సుకరన్ సింగ్, ఈడీ మసూద్ హుస్సేన్, సాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్స్ వైస్ ప్రెసిడెంట్ డొమినిక్ డూప్, టీజీఐఐసీ ఎండీ శశాంక, తెలంగాణ ఏరో స్పేస్ & డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ పీఏ తదితరులు పాల్గొన్నారు.

## కేసులు నిజమైతే హైదరాబాద్ వీడుతా..

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ నాయకులకి గట్టి సవాల్ విసిరారు. తన మీద పెట్టిన కేసులు నిజమైతే తాను రాజకీయాలని వదిలి.. హైదరాబాద్ విడిచి వెళ్లిపోతానని ఛాలెంజ్ చేశారు. కానీ ఆ కేసులు ఫాల్స్ అని తేలితే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రభుత్వం తనపై, తన కుటుంబ సభ్యులపై, అనుచరులపై ఒకే సంవత్సరంలో 20 నుంచి 30 తప్పుడు కేసులు పెట్టిందని ధ్వజమెత్తారు. తన మీద రౌడీ అని ప్రచారం చేయడంపై బీఆర్ఎస్ నేతల కుట్ర ఉందని విమర్శించారు నవీన్ యాదవ్. తనకు న్యాయవ్యవస్థ నమ్మకం కలిగించిందని.. తనను కాపాడిందని ఉద్ఘాటించారు. అలాగే, కాంగ్రెస్ ప్రచార రథాన్ని తగులబెట్టే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలపై కూడా కేసు నమోదైందని తెలిపారు. పోలీసులు ఈ విషయంపై చర్య తీసుకుంటారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌పైన విశ్వాసం ఉంచారని నవీన్ యాదవ్ నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమవుతుందని నవీన్ యాదవ్ స్పష్టం చేశారు.

## దూసుకు వస్తున్న మొంథా తుఫాన్

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొంది. క్రమంగా ఉత్తర వాయవ్య దిశగా కదులుతోందని తెలిపింది. మంగళవారం సాయంత్రం లేదా రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీవ్ర తుపాను తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు గరిష్ఠంగా 110 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. మొత్తంగా ఆంధ్రా వైపుకు ఎంతో వేగంగా దూసుకొస్తోంది. తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేసుకున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు కురవనున్నాయని తెలిపారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు.

తీవ్ర తుఫానుగా రూపాంతరం చెందిన మొంథా మరికొన్ని గంటల్లో తీరం దాటనుంది. దీని ప్రభావంతో ఏపీ, ఒడిశా, తెలంగాణ, తమిళనాడు సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుఫాను ప్రభావంతో ఒడిశా, ఏపీలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీంతో బీచ్‌ల వద్ద అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. అలల ప్రభావం ఎక్కువగా ఉండటంతో పర్యాటకులను సముద్రం వైపు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ మైక్‌లలో అనౌన్స్ చేస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయనున్నట్లు ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై పలువురు కేంద్ర మంత్రులు, మంత్రిత్వ విభాగాల సిబ్బందితో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపింది. అనంతరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్‌లో ఛైర్‌పర్సన్, ఇద్దరు సభ్యులు ఉండనున్నారు. ఈ సంఘం 18 నెలల్లో సిఫార్సులు ఇవ్వనుందని కేంద్రం ఓ ప్రకటనలో వెల్లడించింది. దేశంలో సుమారు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మంది పింఛనుదారుల వేతనాలు, భత్యాలు ఎంత ఉండాలో నిర్ణయించడంలో వేతన సంఘం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతమున్న జీతాలు, పింఛన్లను ఎంత మేర పెంచాలో ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ చేపడుతుంది.

## జూబ్లీహిల్స్‌లో ప్రచార కార్యక్రమాలు రద్దు చేసుకున్న బిఆర్ఎస్

హైదరాబాద్,అక్టోబర్28(వార్త వేదిక సూర్య):

బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు కన్నుమూశారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాటి పార్టీ కార్యక్రమాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రద్దు చేశారు. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమాలను కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# మావోయిస్టులకు భారీ దెబ్బ - పలువురు అగ్రనేతల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ మెంబెర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్ట్రాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడ య్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదు. అవసరమైతే.. వారికి రక్షణ కల్పిస్తాం అని డీజీపీ తెలిపారు. మావోయిస్టులు చంద్రన్నా, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావ్ అ చంద్రన్నది పెద్దపల్లి మండలమని తెలపారు. చంద్రన్న15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారని గుర్తుచేశారు. మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు. 1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీగా ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విజ్ఞుడేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని సీఎం పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.

## బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టో వాగ్దానం చేసింది. 20 రోజుల్లో ప్రతి కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని తెలిపింది. జీవికా దీదీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని ప్రకటించింది. కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను పెర్మనెంట్ చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకువస్తామని తెలిపింది.

రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఇస్తామని, మండీ, మార్కెట్ కమిటీలు పునరుద్ధరిస్తామని పేర్కొంది. జన్ స్వాస్థ్య సురక్ష యోజన కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తామని, జనాభాకు అనుగుణంగా 50 శాతం రిజర్వేషన్‌ను పెంచుతామని హామీ ఇచ్చింది. తేజస్వి యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్డీయే నేతల ప్రసంగాలు వినే ఉంటారని, ఒక్క నేత కూడా బీహార్‌ను ఎలా ముందుకు తీసుకువెళ్తారో చెప్పడం లేదని అన్నారు. నితీష్‌కుమార్‌ను ఎన్డీయే కీలుబొమ్మగా పేర్కొన్నారు. బిహార్ సీఎం నితీష్‌కుమార్‌ను ఎన్నికల కోసమే బీజేపీ వాడుకుం టోందని, నితీష్ బిహార్ సీఎం కారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇప్పటికే ధ్రువీకరించారని, ఎన్నికల తర్వాత బీజేపీ నితీష్‌ను సీఎం చేసే ప్రసక్తే లేదని అన్నారు. ఇండియా కూటమి తనను సీఎం అభ్యర్థిగా ప్రకటించిందని, కానీ ఎన్డీయే ఒక్క మీడియా సమావేశంలో కూడా తమ సీఎం అభ్యర్థి ఎవరో ప్రకటించలేదని అన్నారు. కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహాగట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ముందుగా తామే ప్రకటించామని, ఇప్పుడు ఎన్నికల మేనిఫెస్టోను కూడా మొదటగా తాము విడుదల చేశామని చెప్పారు. దీనిని బట్టే బిహార్ విషయంలో తామెంతో కృతనిశ్చయంతో ఉన్నామో అర్థం చేసుకోవచ్చన్నారు.

తొలి రోజు నుంచి బిహార్‌కు ఏమి చేయదలచుకున్నామో డిసైడ్ చేసుకున్నామని, బిహార్‌కు తిరిగి పట్టాలపైకి తీసుకువస్తామని చెప్పారు. మహాగట్‌బంధన్ 'ప్రాణ పత్ర' కోసం బిహార్ రాష్ట్రం ఎదురుచూస్తోందని, ఈరోజు తమకు శుభదినమని అన్నారు. మహాగట్‌బంధన్ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ చీఫ్ ముఖేష్ సహానీ మాట్లాడుతూ, నవీన బీహార్ కోసం సంకల్ప పత్రాన్ని ఈరోజు విడుదల చేశామని, రాబోయే 30-35 సంవత్సరాల పాటు బిహార్ ప్రజలకు సేవలందిస్తామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను తాము నెరవేరుస్తామని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని వాగ్దానం చేశారు. రాష్ట్ర ప్రజలంతా మహాగట్‌బంధన్‌కు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీయేకు ఎలాంటి సంకల్పం లేదని, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని హాగట్‌బంధన్ ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## హరీష్‌రావుకు పితృవియోగం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో నిర్వహించారు. తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. తన బావతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీశ్ రావును ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కోకాపేటలోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తన సోదరిని, కుటుంబ సభ్యులను ఓదార్చనున్నారు. భర్తను కోల్పోయిన అక్క లక్ష్మమ్మకు కేసీఆర్ ధైర్యం చెప్పారు. ఇక హరీశ్‌రావును గుండెలకు హత్తుకుని కేసీఆర్ ఓదార్చారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తన్నీరు సత్యనారాయణ రావు కన్నుమూశారు. ఆయన పార్థివ దేహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న ఆయన భౌతికకాయంపై





పుష్పగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. హరీశ్ రావును, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీమణి శోభ.. హరీశ్ రావును ఓదార్చారు. సత్యనారాయణ రావు భౌతికకాయానికి నివాళు లర్పించారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణేశ్ గుప్తా, మెతుకు ఆనంద్, హరీశ్ రావును పరామర్శిం చారు. సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు నివాళి అర్పించారు. అలాగే సిఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. కటుఉంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఎపి మాజీ సిఎం జగన్ తదితరులు కూడా సంతాపం ప్రకటించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి పట్ల ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంతాపం తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా విచారం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు తండ్రి మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. సత్యనారాయణ రావు ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిన ప్రార్థించారు. ఈ నేపథ్యంలోనే వైఎస్ జగన్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడి సానుభూతి తెలియజేశారు.

# హైదరాబాద్ అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)

పాదయాత్రలో పాల్గొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డిగూడలో, ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్రంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు సహా సీనియర్ పార్టీ నేతలు పాల్గొని విజయవంతం చేశారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై తీవ్ర విమర్శలు**

ఈ సందర్భంగా నేతలు మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన విధానాలపై మండిపడ్డారు. ఇప్పటివరకు బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు అవకాశం కల్పించారని, ఈసారి బీజేపీకి అవకాశం ఇస్తే జూబ్లీహిల్స్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. పదేండ్లు బీఆర్ఎస్, రెండేండ్లుగా కాంగ్రెస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. గడపగడపకూ తిరుగుతూ ఓటర్లకు కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాలను వివరించారు. ఆరు గ్యారంటీలు సహా ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని కాంగ్రెస్‌ను దుయ్యబట్టారు.



**ఎంఐఎం, కాంగ్రెస్ పొత్తుపై మండిపాటు**

అభ్యర్థిని నిలబెట్టకుండా కాంగ్రెస్‌తో ఎంఐఎం లోపాయికారీ ఒప్పం దంపై మండిపడ్డారు. అధికారంలో ఎవరు ఉంటే వారితో కలిసిపోతూ హైదరాబాద్ అభివృద్ధిని ఎంఐఎం అడ్డుకుంటుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్, ఎంఐఎం అనైతిక పొత్తుతో ఎదురయ్యే సమస్యలను వివరించారు. రౌడీషీటర్లను ప్రోత్సహిస్తూ, కబ్జాలకు పాల్పడే వ్యక్తులకు ఈ రెండు పార్టీలు కొమ్ముకాస్తున్నాయని మండి పడ్డారు. ఎన్నికల పోటీలో లేకుండానే జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో పెత్తనం అంతా ఎంఐఎం చేస్తుందని ఆరోపించారు.

**అభివృద్ధి హామీలతో బిజెపిని గెలిపించాలని విజ్ఞప్తి**

నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గుండాయిజం, కబ్జాలు, రౌడీషీటర్ల నుంచి రక్షణ కల్పిస్తామని పేర్కొన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సహకారంతో జూబ్లీహిల్స్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. రోడ్డు, విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం.. అవసరమైన చోట బస్తీ దవాఖానాల ఏర్పాటు, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్స్ ఏర్పాటు చేస్తామని ప్రజలకు వివరించారు. ప్రజల కష్టాలు, ఇబ్బందులు ఆరా తీస్తూ కమలం గుర్తుకు ఓటు వేసి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ నేతలు ప్రచారం చేశారు. బీజేపీకి ఓటు వేసి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం అని చెప్పారు. తన మాటకు కట్టుబడి కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండని అన్నారు. అంతేకాకుండా, సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి ఇవ్వాల్సిందేనని అన్నారు.. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లు మూసుకోలేదని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చారు. ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే అని రేవంత్ అభినందించారు. నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను ఇస్తున్నామని సీఎం తెలిపారు. హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తాం అని ఆయన అన్నారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తాం. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని సీఎం తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్‌కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

(మొదటి పేజీ తరువాయి)

తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితి పైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.






## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సంతాపం

**మైలర్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య):** మాజీ మంత్రి మరియు సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతిపట్ల రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, ప్రకాష్ గౌడ్ క్రీన్స్ విల్లాస్‌లోని హరీష్ రావు స్వగృహానికి విచ్చేసి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి



పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం, ప్రకాష్ గౌడ్ హరీష్‌రావుని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతిచెందిన సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు.

## శ్రీకృష్ణ నగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారం

**మైలర్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య):** శివరాంపల్లి శ్రీకృష్ణ నగర్ కాలనీలో గత మూడు సంవత్సరాలుగా చిన్నపాటి వర్షం కురిసినా డ్రైనేజీ పొంగిపొర్లి ఇళ్లలోకి మురికినీరు చేరుతున్న సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురికినీటి నిల్వల వల్ల దోమలు, ఈగలు విస్తరించి స్థానికులు అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను హెచ్ఎండబ్ల్యూ ఎస్ డీజీఎం



జోహార్ దృష్టికి తీసుకువెళ్లగా, వారు వెంటనే హైటెక్ మిషన్ సిబ్బందిని పంపించి డ్రైనేజీ లైన్‌ను శుభ్రపరిచే చర్యలు చేపట్టారు. అనంతరం పాత లైన్‌కు ఎస్టిమేషన్ చేసి కొత్త లైన్ వేయుటకు మెజర్‌మెంట్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ డివిజన్ మాజీ అధ్యక్షుడు తిరుమలేష్, మహిళా మోర్చా నాయకురాలు అంబికా ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ పాల్గొని స్థానిక ప్రజలతో కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. జిహెచ్ఎంసి మరియు హెచ్ఎండబ్ల్యూ ఎస్ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## “ప్రమాద నివారణకై ఇనుప జాలీ”లు ఏర్పాటు

**మోత్కూరు, అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట ( శ్రీకాంతాచారి చౌరస్తా ) వద్ద ప్రమాదకరంగా ఉన్న బృందావన్ కాల్వ”కు ఇరువైపులా మున్సిపల్ సిబ్బంది మంగళవారం నాడు ఇనుప జాలీలను ఏర్పాటు చేశారు. గతంలో ఈ ప్రాంతంలో పలువురు వాహనదారులు



ప్రమాదాలకు గురై కాల్వలో పడి త్రీవంగా గాయపడ్డారు. దీంతో అప్రమత్తమైన మున్సిపల్ సిబ్బంది తాత్కాలికంగా ప్రమాద నివారణ చర్యలల్లో భాగంగా ఈ జాలీలు ఏర్పాటు చేశారు. ఈజాలీలను మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేయడంపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భాస్కర్ రెడ్డి చిత్రపటానికి ఘన నివాళి

**మోత్కూరు, అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు విద్యుత్ కార్యాలయంలో పనిచేస్తూ.. ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్‌లో ఇటీవల విద్యుత్ షాక్ గురై ఆకాల మృతి చెందిన ఆత్మకూరు( ఎం) మండలం పారుపల్లి గ్రామానికి చెందిన బద్దిపడుగ భాస్కర్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం నాడు విద్యుత్ ఉద్యోగులు ఆయన చిత్రపటానికి స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు విద్యుత్ ఉద్యోగులు మాట్లాడుతూ భాస్కర్



రెడ్డి ప్రతినిత్యం తమతో కలిసి పని చేసే వారని ఆయన ఆకాల మరణం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు వీరయ్య వెంకట్ రెడ్డి , సతీష్, ప్రకాష్ , విగ్నేష్ , వంశీ తదితరులు పాల్గొన్నారు.


## ఆదర్శ కాలనీ ప్రధాన రహదారి పక్కన

# చెత్తాచెదారం

### ప్రజారోగ్యంపై జి.హెచ్.ఎం.సి. నిర్లక్ష్యం తగదు:

### స్థానికుల తీవ్ర ఆందోళన

**మైలర్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లో ఆదర్శ కాలనీ ప్రధాన రహదారి పక్కనే చెత్త చెదారం నిల్వ ఉండడం స్థానికులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. అదే ప్రదేశంలో కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు కరెంటు సిబ్బందికి కూడా ఇబ్బంది కలుగుతోంది. స్థానికుల మాటల్లో జీహెచ్ ఎంసీ శానిటేషన్ సిబ్బంది తరచుగా చెత్తను తొలగిస్తున్నప్పటికీ కొంతకాలం తర్వాత మళ్లీ అదే పరిస్థితి తలెత్తుతోందని తెలిపారు. రహదారిపై చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపించి వాహన దారులు, పాదచారులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. చెత్త కుప్పలు చూసి కొందరు మరింత చెత్తను అక్కడే పారేయడంతో సమస్య మరింత తీవ్రమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి పక్కన చెత్త వేయ కుండా కఠిన చర్యలు తీసుకోవాలని, శాశ్వత పరిష్కారం కోసం జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే స్పందించాలని వారు విజ్ఞప్తి చేశారు.





## అధికారుల అండతోనే భారత్ గ్యాస్‌లో అక్రమ వసూలు...

### తెలంగాణ వినియోగ దారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య

**మోత్కూరు, అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య):** భారత్ గ్యాస్ ఏజెన్సీ మోత్కూరు గత కొన్ని సంవత్సరాలుగా అక్రమా వసూళ్లకు పాల్పడుతున్న ఆ సంస్థపై సివిల్ సప్లై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వినియోగ దారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మోత్కూరు సివిల్ సప్లై ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్ గ్యాస్ ఏజెన్సీ ఎల్పీజీ నిబంధనలు పట్టించుకోకుండా తమ సొంత నిబంధనలతో గ్యాస్ వినియోగ





దారులను మోసం చేస్తున్నారని అన్నారు. ఎల్పీజీ నిబంధనల ప్రకారం గ్యాస్ వినియోగదారునికి బుకింగ్ చేసుకున్న సీరియల్ ప్రకారంగా వినియోగదారుని ఇంటి వద్ద సిలిండర్ డెలివరీ చేసి గ్యాస్ బిల్లుపై ముద్రించిన మొత్తానికే డబ్బులు తీసుకొని బిల్లుపై సంతకం తీసుకొని ఇవ్వాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఏజెన్సీ నిర్వాహకులు ఎలాంటి సీరియల్ పాటించకుండా ప్రధాన రోడ్లపైనున్న ఖాళీ సిలిండర్ల దగ్గర మాత్రమే సిలిండర్లు డెలివరీ చేస్తూ గ్యాస్ బిల్లు ఇవ్వకుండా బిల్లుపై వారి సంతకం లేకుండా అదనపు బిల్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు జిల్లా కలెక్టర్ సివిల్ సప్లై అధికారుల దృష్టికి తీసుకపోయిన పట్టించుకోవడం లేదన్నారు. ఈ అక్రమాలపై తక్షణమే స్పందించకుంటే సివిల్ సప్లై కమీషనర్ ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.



## వాటర్ పైప్‌లైన్ కోసం రోడ్డును తవ్వారు..

# పూడ్చటం మరిచారు..

**మోత్కూరు, అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్‌లో అక్కడ ప్రజలకు మంచినీటి సమస్యకు ఇబ్బందులు కాకుండా వాటర్ పైప్ లైన్ కోసం రోడ్డును తవ్వారు... వారం రోజులు కావొస్తున్న నేటికీ పూర్చకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ తవ్విన రోడ్డుతో ఒక కిలోమీటరు పొడువునా అటువైపు ఉన్న నివాస గృహాల ప్రజలకు, మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాల వెళ్లే విద్యార్థులకు ఉపాధ్యాయులకు పాదాచారులకు త్రీవ అంతరాయం కలుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఈ పైపులైన్ కోసం గుంతల వల్ల డ్రైనేజీ పైపులు పలిగి మురుగు నీరు చేరి రోడ్లపై నిలచడంతో దుర్వాసన వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టి రాకపోకలనుయధావిధిగా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## జర్నలిస్టు మల్లయ్య చారి మాతృమూర్తి వెంకటమ్మ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామక్రిష్ణారెడ్డి

**మోత్కూరు:(అడ్డగూడూరు)అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** అడ్డగూడూర్ మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, అడ్డగూడూరు ప్రజా పక్షం దినపత్రిక విలేఖరి మాతృమూర్తి మారోజు వెంకటమ్మ మంగళ వారం నాడు ఆకాల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ ఆయిల్ ఫెడ్ చైర్మన్, బారాస కంచర్ల రామక్రిష్ణారెడ్డి వెంకటమ్మ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల బిసి సెల్ మండల అధ్యక్షుడు కడారి సైదులు,లి బిఆర్ఎస్ మండల యువ నాయకులు గూడెపు పరమేష్, స్థానిక నాయకులు వెంకటయ్య, డాక్టర్ నాగయ్య, రాములు, వీరయ్య, శ్రీను, మల్లయ్య,



కన్నేబోయిన సురేష్, యాదగిరి, రమేష్, గీతా రాణి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన ఉపాధి హక్కును కాలరాస్తున్న పాలకులపై ఉద్యమిస్తాం

### కార్పొరేట్‌లకు దేశ సంపదను దోచి పెట్టిన చరిత్ర మోడీ ప్రభుత్వానిదే

### ఎల్ఐసి సొమ్మును అదానీకి ధారాదత్తం చేసిన బీజేపీ

### ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర

**మోత్కూరు(భువనగిరి టౌన్) అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య):** భారత రాజ్యాంగం కల్పించిన ఉద్యోగ, ఉపాధి హక్కును కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకులపై ఉద్యమించాలని,కార్పొరేట్ లకు దేశ సంపదనుదోచి పెట్టిన చరిత్ర మోడీ ప్రభుత్వానిదేనని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు.ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం యాదాద్రి భువనగిరిలోని కార్యాలయంలో ఏఐ వైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి ధర్మేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎల్ఐసి సొమ్మును ఆదానికి ధారాదత్తం చేసిన బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదకరమని ఆరోపించారు. పేద



ప్రజలు ఎల్ఐసికి రూ. 33వేల కోట్ల రూపాయల డిపాజిట్ చేస్తే అదానీ కంపెనీ సంక్షోభంలో ఉన్నదని వారిని ఆదుకోవడం కోసం ఎల్ఐసి వద్ద వేల కోట్ల పేద ప్రజల డబ్బులు అదానీ కంపెనీకి ఇవ్వడం మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానం అర్థం అవుతుందన్నారు. ప్రధాని మోదీ పరిపాలనతో దేశం తిరోగమనానికి వెళ్లిందని, కేవలం ప్రసం గాలు, మాటలు తప్పితే ప్రజలకు చేసేందేమీ లేదని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం గడిచిన 12ఏండ్ల కాలంలో బడా కార్పొరేట్ లకు 15లక్షల కోట్ల రూపాయల దేశ సంపదను అక్రమంగా దోచి పెట్టిన నీచ చరిత్రను మూటగట్టుకున్నారని ఆయన ధ్వజమెత్తారు.

గతంలో బడా కార్పొరేట్ శక్తులు ప్రభుత్వంకు 37శాతం పన్ను కడితే, ఈ బీజేపీ హయాంలో దానిని 16శాతానికి తగ్గించారని, దీని కారణంగా దేశ సంపదకు 9లక్షల కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని ఆరోపించారు.బడా కుబేరులకు యథేచ్ఛగా రాయితీలు ప్రకటించి, సామాన్యుల జీవన పరిస్థితులను దేశ వ్యాప్తంగా దుర్భర స్థితికి మార్చిన చరిత్ర మోడీ ప్రభుత్వానిదని ధర్మేంద్ర దుయ్యబట్టారు. మోడీ 140కోట్ల ప్రజానీకానికి ప్రధాని కాదని, ఒక శాతం ఉన్న నల్ల కుబేరులకు ప్రధానిగా మారారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను మూస్తూ, కార్పొరేట్ లకు రెడ్ కార్పెట్ ఎందుకు వేస్తున్నాడో స్పష్టం చేయాలన్నారు. కార్పొరేట్ పై ఏఐవైఎఫ్ జాతీయ స్థాయిలో యువజనులు, పౌరుల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. ఉద్యోగ హక్కును ప్రతి నిరుద్యోగికి ఇచ్చేవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి. అవినీతి, అక్రమాలపై యువత నిరంతరం పోరాటాలు సల్పించాలని, 100 సంవత్సరాల సీపీఐ పార్టీ త్యాగాలను యువత లోకి తీసుకెళ్లి, సమ సమాజ స్థాపనే లక్ష్యంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.

ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్.లు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి కల్పన కేంద్రాలు నామమాత్రంగా వ్యవహరిస్తోందని, ఉపాధికి అవసరమయ్యే నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆయా రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలపై సర్వేలు నిర్వహి స్తామని తెలిపారు.

ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, జిల్లా సమితి సభ్యులు ఎండీ. నయీమ్, బద్దుల శ్రీనివాస్, సుద్దాల సాయికుమార్, బెల్లి శ్రీకాంత్, నర్సింహాచారి, అలంశెట్టి వెంకటేష్, విజయ్, భాను కృష్ణ, కంబాల వెంకటేష్, తోటకూరిశ్రీకాంత్, అనంతుల నర్సింహా తదితరులు పాల్గొన్నారు..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# స్థానిక ఎన్నికల కోసం సర్కస్ ఫీట్లు : పీసరి

**మోటకొండూరు, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** మూటకొండూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి "మల్ల ఆశోక్" ఆధ్వర్యంలో విలేఖరుల



సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ విలేఖరుల సమావేశన్ని ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు "పీసరి తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ మూటకొండూర్ మండలం ప్రజా పోరాటాల (ఉద్యమాల)ఫలితంగా వచ్చిందని,తేది 27-10-2025 న జరిగిన తహసీల్దార్ మరియు మండల పరిషత్ కార్యాలయం భూమి పూజ కార్యక్రమం డ్రామను తలిపించే విధంగా ఉందని, ఈ కార్యక్రమం కోసం ఏర్పాటుచేసిన మీటింగ్ పార్టీ మీటింగ్‌లా ఉందని,ప్రభుత్వ ప్రజల మీటింగ్‌లా లేదని(భూమి పూజ చేసినప్పుడు శిలాఫలకలు ఏర్పాటు చేయాకపోవడంతో అనుమానములకు తవిస్తుందని) స్థానిక ఎన్నికల్లో లబ్ధికోసం తప్ప చిత్తశుద్ధి కనపడడం లేదని,ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటును గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని, మూటకొండూర్ మండలంపై సవతి తల్లి ప్రేమ చూపి,కాలయాపన చేసి తగిన మూల్యం చెల్లించదని, ఇప్పుడున్న ప్రభుత్వం కూడా మూటకొండూర్ మండలంపై సవతి తల్లి ప్రేమ చూపించి మండల ప్రభుత్వ కార్యాలయాల కోసం ప్రభుత్వ స్థలాలు కావలనడం విడ్డూరంగా ఉందని,చిత్తశుద్ధి ఉండి ఉంటే 10కోట్లు,200కోట్లు అని పలకుతున్నారు తప్ప,ధనం వెచ్చించి ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయలేక పోతున్నారని ఏద్దేవా చేసి ప్రభుత్వం ఏర్పాటై 2 సంవత్సరాలు గడిచిపోతున్న వంగపల్లి నుండి కాప్రాయిపల్లి వరకు డబుల్ రోడ్డుపై కూడా కాలయాపననే అని,మూటకొండూర్ మార్కెట్ ఏర్పాటును చేయకుండా సంవత్సర కాలం కావలనడం మూటకోండూర్ మండల ప్రజలను మోసం చేయడమేనని, సభ ముఖంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్, రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి ఆలేరు నుండి కాటేపల్లి వరకు డబుల్ రోడ్డు కావలని అడిగితే మంత్రి పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని, వివధ కార్యక్రమాల గురించి మూటకొండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్‌కి పేచ్చులుడిన బిల్డింగ్ (భవనాలు) కనిపించలేదా,

వెంటనే పిఎం శ్రీకి ఎంపిక చేయించాలని, మీరు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు అన్ని కూడా కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో జరుగుతున్నవే, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోవు స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయదుంధుభి మోగిస్తుందని, ప్రజలు భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించుటకు సిద్ధంగా ఉన్నారని, రాబోవు 2029లో జరుగనున్న ఎన్నికలలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాబోతుందని, అధికారంలోకి వచ్చిన తరువాత మూటకోండూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల కోసం భూమిని కొనుగోలు చేసైన సమీకృత భవనాలు నిర్మించుకున్నటమని తెలిపారు.ఈ విలేఖరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ తండ కృష్ణ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్,ఆలేటి నాగరాజు, బాల్ద నర్సింహులు,శనిగారం ప్రదిప్, రేగు మల్లేష్, గాజుల బంగారి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 4వ మహాసభ

# విజయవంతం చేసిన యాదాద్రి జిల్లా కల్లు గీత కార్మిక సంఘం

- **అమరులు స్ఫూర్తితో ఉద్యమాలను నిర్మించి తమ హక్కులను సాధించుకోవాలి.**
- **గీత కార్మికులు సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలి.**
- **అమర జీవులు బొమ్మగాని ధర్మాభిక్షం ఆశయాలు సాధిద్దాం.**
- **గీతా కార్మిక సంఘము యాదాద్రి జిల్లా నాయకులు దంతురి మల్లయ్య గౌడ్.**

**గుండాల, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** మంగళవారం తెలంగాణా కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ 4వ మహాసభను ఉద్దేశించి గీతా కార్మిక యాదాద్రి జిల్లా నాయకులు దంతురి మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ చేతివృత్తిలలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టివృత్తిని కల్లుగీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితులలో తమ కుటుంబ పోషణాల నిమిత్తం తప్పనిసరి పరిస్థితులలో చేస్తూ జీవిస్తున్నారని స్వతంత్రం వచ్చి సుమారు 80 సంవత్సరాలు వచ్చిన ఎన్ని ప్రభుత్వాలు మారిన కల్లుగీత కార్మికుల గీతాన్నల తలరాతలు మాత్రం మార్తలేవని ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి బడ్జెట్లో అధిక మొత్తంలో నిధులు కేటాయించి.వృత్తిని ఆధునికరించి. వృత్తిలో పనిచేస్తున్న గీతా కార్మికుల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం కోసం ప్రతి ఇంటికి 2 లక్షల రూపాయల సబ్సిడీ రుణాలు ఇవ్వాలని. గత ప్రభుత్వ యిస్తామన్న గీత కార్మికులకు మోటార్



సైకిల్ లు ఇవ్వాలని. ప్రతి గీత కార్మికునికి వృద్ధాప్య పెన్షన్ 4000 రూపాయలకు పెంచి ఇవ్వాలని. నందనములో నీరా కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని.వృత్తిలో పనిచేస్తూ సహజ మరణం పొందిన గీత కార్మికులకు కూడ 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా వచ్చే విధంగా గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలని. తాటిచెట్ల పై నుండి పడి ఎక్స్ గ్రేషియా మంజూరైన జిల్లాలోని వంద మందికి రావాల్సిన రెండు కోట్ల 80 లక్షల పెండింగ్ డబ్బులను వెంటనే విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందించాలని కోరారు.

ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయిస్తూ నీటి వసతి కల్పించాలని. వృత్తిలో ప్రమాదాలకు గురైన వారికి ఇస్తున్న ఎక్స్ గ్రేషియాను 10 లక్షలకు పెంచి తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇలా ప్రభుత్వం ఎన్నికల ముందు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను ఇచ్చిన మాట ప్రకారం గీతా కార్మికులకు చేయవలసిన సంక్షేమ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడం కోసం గీత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని. కల్లుగీత కార్మిక సంఘం ఉద్యమ నిర్మాతలు అమర జీవులు బొమ్మగాని ధర్మాభిక్షం . బైరు మల్లయ్య తోట్ల మల్సోర్ . సూదగాని ఏట్టయ్య లు ఇచ్చినస్ఫూర్తితో మన సమస్యలపై మనం కదలకుండా మనము ఉద్యమాలు నిర్మించకుండా ఏ ప్రభుత్వాలు కూడా మన సమస్యలు పరిష్కారం చేయలేవని ఉద్యమాలు పోరాటాలే గీతన్నల బతుకుల్లో మార్పు తెస్తాయని అలా చేయడం వల్లే గతంలోని ప్రభుత్వాలు బడలు వచ్చి కొన్ని హక్కులు సాధించుకున్నామని సాధించుకోవాలంటే అందుకు గీత కార్మికులు పోరాటాలకు ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. భవిష్యత్తు ఆందోళన కార్యక్రమంలు రూపొందించడం కోసం. కార్మికులను చైతన్యవంతం చేయడం కోసం జిల్లాలో పటిష్టమైన కల్లు గీత కార్మిక సంఘం ఉద్యమాన్ని నిర్మించడం కోసం జరుగు తున్న జిల్లా 4వ మహాసభలను జిల్లాలోని గీత కార్మికులందరూ కూడా సహకరించి ముందుకు నడవలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న,దంతురి మల్లయ్య గౌడ్,దంతూరి సత్యనారాయణ, మూసిగంపుల పార్వారములు,సుడగాని రామచంద్రయ్య, బత్తిని బిక్షం,సోమయ్య, బలారాజు,కల్లుగీత కార్మిక సంఘం అంబాల అధ్యక్షులు,జిల్లా సహాయ కార్యదర్శి దూపటి వెంకటేష్ గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు..

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**- సిపిఎం డిమాండ్**

**భువనగిరి, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** భువనగిరి మండల వ్యాప్తంగా సొసైటీ, ఐకేపీ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి వానకాలం వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు తక్షణం చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని వడపర్తి ఐకెపి కేంద్రాన్ని సందర్శించి అక్కడున్న రైతులతో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నా అనంతరం నర్సింహ, అంజయ్య లు మాట్లాడుతూ వడపర్తి ఐకెపి సెంటర్లో వడపర్తి, మన్నెవారుపంపు గ్రామలకు సంబంధించిన 70, 80 మంది రైతులు గత 25 రోజులుగా తాము పండించిన ధాన్యాన్ని తీసుకు వచ్చి ప్రభుత్వం కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కానీ ప్రభుత్వం ఇప్పటివరకు పలాన రోజు కొనుగోలు కేంద్రం ప్రారంభించి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేస్తామ నేటికి స్పష్టమైన తేదీని ప్రకటించకపోవడం చాలా దారుణమని విమర్శించారు. మండల వ్యాప్తంగా కాల్వలు, చెరువులు, బావులు, బోర్ల కింద నాటు పెట్టి కోతలు కోసి కోసిన వరి ధాన్యాన్ని ఆయా ఐకేపీ, సొసైటీ కేంద్రాలలో వరి ధాన్యము రాశులు పోసినా ప్రభుత్వము ఎందుకు కొనుగోలు చేస్తలేరని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేసినారు. గత సంవత్సరం కూడా రైతుల ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేయకపోవడంతో ధాన్యాన్ని ఆయా కేంద్రాలలో నిల్వ చేసుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదురుకున్నారని అన్నారు. ఇప్పటికే మార్కెట్ లలో



వానకు తడుస్తూ వడ్లు మొలకెత్తి, నల్లగా మారి నానా ఇంబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దాన్యం మార్కెట్ లో నిల్వ చేసుకునేందుకు ఒకొక్క రైతు సుమారుగా 10 వేల రూపాయలకు ఏగా పట్టాలకు ఖర్చు అయ్యే పరిస్థితి ఉందని ప్రభుత్వమే వరి ధాన్యం నిల్వ కోసం పట్టాలు, వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రేపటిలోగా మండల వ్యాప్తంగా అన్ని కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు చేపట్టకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని నర్సింహ, అంజయ్య లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఆయుర్వేదిక్ డాక్టర్ సయ్యద్ నుస్రత్‌ని సస్పెండ్**

**డాక్టర్ రజిని కుమారి,డాక్టర్ వీరన్న షోకాజ్ నోటీసులు జారీ**

**రామన్నపేట, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట ఏరియా ఆసుపత్రిని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఈ రోజు ఎంత మంది సిబ్బంది విధులకు హాజరు అయ్యారని రిజిస్టర్ ను పరిశీలించారు. విధులకు అనధికార గైర్హాజర్ అయిన డాక్టర్లపై చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్.. అనధికారికంగా విధులకు హాజరుకాని వైద్యులు, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రి లో ఎమర్జెన్సీ వార్డులను కలియ తిరిగారు, వార్డులలో పరిశుభ్రంగా లేనందున శానిటేషన్ సిబ్బంది



పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బంది ని హెచ్చరించిన కలెక్టర్.వైద్యులు అందరూ రోజు విధులకు హాజరు కావాలని నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తప్పవు అనిహెచ్చరించారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ మాట్లాడారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులు మంచిగా వైద్యం అందిస్తున్నారా, సిబ్బంది ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో వర్షం నీరు నిలువ ఉండడంతో నీరు బయటకు వెళ్లేలా మార్గం ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఇంచార్జిలతో సమావేశమైన తుంగతుర్తి ఎమ్మెల్యే

**మోత్కూరు అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ (హైదరాబాద్) ఉప ఎన్నికల నేపథ్యంలో మధురానగర్ పి.ఎస్ నెంబర్ 334, 335, రాజ్ నగర్ పి.ఎస్. నెంబర్ 357, 358, 359, 360, 361



ఏడు పోలింగ్ బూత్ లు, 14 మంది ఇంచార్జిగా ఉన్న నాయకులతో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మంగళవారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూకృషి చేయాలన్నారు. ఆయా బూత్ ఇంచార్జిల ఉన్నా నాయకులకు సమీక్ష సమావేశం నిర్వహించి, దిశ నిర్దేశం చేశారు.

## గ్రామస్తుల సహాయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు : ఎస్సై వెంకట్ రెడ్డి

**అడ్డగూడూరు, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామ ప్రజల(హైవే పక్కన ఇండ్ల వాళ్ల) కోరిక మేరకు నేరాల నివారణకు సిసి కెమెరాలు



కావాలని అడగగా పోలీస్ వారి చొరవతో ఆ గ్రామానికి చెందిన కూరాకుల హరిప్రసాద్ సహాయ సహకారాలతో 4 సిసి కెమెరాలను బొడ్డుగూడెం హైవే పై మంగళవారం రోజు అమర్చి గ్రామ ప్రజలకు మేలుకొరకు సహకరించడం జరిగిందని ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడివో శంకరయ్య

**అడ్డగూడూరు, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం పరిధిలోని కంచనపల్లి గ్రామంలో కస్తూరిబా స్కూల్ ను ఎంపీడీవో శంకరయ్య తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని అక్కడ





సిబ్బందికి తెలియజేశారు. అనంతరం వంట సామాగ్రిని బియ్యం పప్పు నాణ్యమైన కూరగాయలను అందించాలని పరిశీలించారు. విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని చదువు అనేది ఒక మంచి ఆయుధం..చిన్న వయసు నుండి చదువుపై శ్రద్ధ చూపాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి సూపర్వైజర్ మధురమ్మ, పాఠశాల యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మంగళవారం మృతి చెందగా వారి పార్థివదేహానికి మంత్రులు పొన్నం ప్రభాకర్ వివేక్ మాజీమంత్రి కేటీఆర్ లతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు




www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు


**కోరుట్ల, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని కిరాణా దుకాణాలు ప్లాస్టిక్ ఏజెన్సీలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని 8000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించాలి



లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది మరియు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ డబ్ల్యూ ఎం -2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును.

ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ ,అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, హేమంత్, రాజు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా
## రెండోసారి గాజుల ఆంజనేయులు ఎన్నిక



**వలిగొండ, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కలిగిత కార్మిక సంఘం 4వ మహాసభలు చౌటుప్పల్ ఎమ్మెస్ రెడ్డి గార్డెన్లో రాగిరి కృష్ణయ్య మద్దెల రాజయ్య ధూపాటి వెంకటేష్ అధ్యక్ష వర్గంగా జరిగిన మహాసభలలో ముఖ్య అతిథులుగా కలిగితే కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుయ కార్యదర్శిలు మేకపోతుల వెంకటరమణ బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వృత్తిని ఆధునికరించి నీరా తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతి యువకులకు ఉపాధి కలిగించే ఆలోచన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామానికి చెందిన గాజుల ఆంజనేయులు రెండోసారి యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

## కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీలకు మంజూరు అయిన 37.40 కోట్లు
# కేంద్ర ప్రభుత్వ నిధులే

### భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్

**కోరుట్ల, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):**

భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణశాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (యు ఐ డి ఎఫ్) ద్వారా టైర్ -3 మున్సిపాలిటీలైన మన కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీలకు 37.40 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిన సందర్భంగా ప్రియతమా ప్రధాని నరేంద్ర మోడీకి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇందూరు



పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి పాలాభిషేకం చేయడం జరిగింది

భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, ఇందురి తిరుమల వాసు, సుధవేణి మహేష్, ఇందూరి సత్యం మాట్లాడుతూ

గత రెండు రోజులుగా కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు కోరుట్ల మున్సిపల్ కు మంజూరు అయిన నిధులు తమ పార్టీ నేతలే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించినరానీ గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు ఈ నిధులు పూర్తిగా కేంద్రం నుండి వచ్చినవే అని ఆయన అన్నారు కేంద్రం లో కోరుట్ల నాయకుడు దమ్మున్న లీడర్ ధర్మపురి అరవింద్ అన్న గారు ఉన్నారని కేంద్ర నిధులు అడగకుండానే కోరుట్ల పట్టణానికి వస్తాయని అడిగితే అమ్మ అయినా పెట్టదు కానీ మా నాయకుడు ధర్మపురి అరవింద్ గారు అడగకుండానే కోరుట్ల కు నవోదయ విద్యాలయాము నియోజకవర్గములో కేంద్రీయ విద్యాలయం తీసుకొచ్చారని అన్నారు కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధుల విషయంలో నిలదీయాలని అలాగే కేంద్రం ఇచ్చిన ఈ 37 కోట్ల 40 లక్షలు పట్టణంలో అన్ని వార్డులకు పారదర్శకతతో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలోప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్ చెట్లపెల్లి సాగర్ సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాసరావు పోతుగంటి శ్రీనివాస్ పెండెం గణేష్ గిన్నెల శ్రీకాంత్ ఉపాధ్యక్షులు అక్కినపల్లి వెంకటరమణ తోట రాజేశం ఒళ్ళుజి నగేష్ మైదం సత్యనారాయణ ఉప్పులూటి రాఘవులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సడిగే మహేష్ జక్కుల ప్రవీణ్ కిషన్ మోర్చా ఎల్లాల నారాయణరెడ్డి ఉరుమడ్ల చరణ్ ఓం ప్రకాష్ మూరు విజయ్ రాదారపు సత్యనారాయణ గోనె రాజారాం నేమూరి విజయ్ తోట రాజేశం బీజేవైఎం అధ్యక్షులు కలాల సాయిచంద్ తోట దుర్గ ప్రసాద్ బీజేవైఎం ఉపాధ్యక్షులు ధమ్మ సంతోష్ పంబల అజయ్ బల్క ప్రేమ్ సాగర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**దేవరకొండ, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారి గెలుపే లక్ష్యంగా నేడు రహ్మత్ నగర్ డివిజన్లో బూత్ లెవెల్ మీటింగ్ ఏర్పాటు చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్

## ఓ యువత మద్యపానాన్ని మానుకోండి..
# మీ కుటుంబాలను రోడ్డుపాలు చేయకండి..

**మోటకొండూరు,అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** ఎమ్ ఎన్ ఎస్ ప్రధాన కార్యదర్శి, నారాయణపేట జిల్లా, అశోక్ చక్రవర్తిగా మాట్లాడుతూ... ఇటీవల 22న కోటకొండ టు నారాయణపేట రోడ్డులో బొమ్మను పాడు శివారులో జరిగిన బైక్ యాక్సిడెంట్‌లో బాలు అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు, మరో ఇద్దరిలో ఒకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలు అయ్యారు, మరొకరు రెండు కాళ్లు విరిగి ఆసుపత్రిలో ఉన్నాడు. వీళ్ల ఆ యాక్సిడెంట్ కు గురికావడానికి ముఖ్య కారణం మద్యం సేవించి బైక్ నడపడం మరియు ఎవరైనా వేరే వాహనం గుద్దిందా... లేదా వీరే ఓవర్ స్పీడ్‌తో వెళ్లి కింద పడ్డారా...అనేది ఇప్పటికి తేలలేని పరిస్థితి నెలకొంది.



ఒకవైపు మేకల పెంపకమే జీవనాధారంగా బతుకుతున్న వ్యక్తి బాలు అనే కుర్రాడు. అతి చిన్న వయసులో అంటే పెళ్లి అయ్యి మూడేళ్ల కూతురు ఆరు నెలల కొడుకు ఉన్నారు. అలాంటి పరిస్థితిలో ఇలా రోడ్డు యాక్సిడెంట్లో మరణించడం చాలా బాధాకరం, తన భార్య పరిస్థితి ఏమవుతుంది ఒక్కసారి ఆలోచించండి. ఇంత చిన్న వయసులో ఆమె ఆ ఇద్దరి పిల్లలను ఎలా పోషిస్తుంది, సరిగ్గా ఆ ఇంటి పెద్దమనిషి చనిపోయిన సంవత్సరానికి ఆ బరువు బాధ్యతలను మోస్తున్న కొడుకు కూడా ఇప్పుడు యాక్సిడెంట్ లో చనిపోవడం అక్కడున్న చుట్టు ప్రక్కల వారిని ఎంతో కంటతడి పెట్టించింది. బాలు కుటుంబం రోదన, ఆర్తనాదాలు వర్ణించలేనివి.

మరోవైపు తీవ్రగాయలతో ఆసుపత్రి పాలు అయినా బొగ్గుల శ్రీను తన భార్య చనిపోయి తాపీ మేస్త్రి పని చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇప్పుడు ఇలా యాక్సిడెంట్ జరగడంతో ఆయన పరిస్థితి మరింత అధ్వానంగా తయారయింది.

ఇంకొకరు శేఖర్ గౌడ్ అనే వ్యక్తి పొలం పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవలే తనకు సంవత్సరం కిందనే పెళ్లి జరిగింది. ఇప్పుడు ఈ ఆక్సిడెంట్ లో రెండు కాళ్లు విరిగి ఆసుపత్రిలో ఉన్నాడు ఈ ఘటన దామరగిద్ద మండలం, కంసాన్ పల్లి గ్రామంలో చాలా విషాదకరమైన ఘటన. కావున ఓ యువకుల్లారా... పెద్దల్లారా... దయచేసి మద్యపానాన్ని మానుకోండి. మందు తాగి డ్రైవింగ్ చేయకండి ఎక్కడికైనా బైక్ పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించండి. ఒక్కసారి మందు తాగే వ్యక్తులు ఆలోచించండి. ఈరోజు బాలు పరిస్థితిని చూశారు కదా... మిమ్మల్ని మీరు ఒకసారి బాలు స్థానాన్ని ఊహించుకోండి మీకే అర్థమవుతుంది, కుటుంబాన్ని పోషించే వ్యక్తి ఆ కుటుంబం కోల్పోతే ఎంత దారుణంగా ఉంటుందో మీరు చూశారు కదా...! ఇప్పటికైనా మీ అలవాటును మానుకోండి, మందు తాగకండి మీ కుటుంబాలను బాధ పెట్టకండి, మంచిగా



ఆరోగ్యంగా జీవించండి. ఈ ఆక్సిడెంట్ కేసును పోలీస్ అధికారులు త్వరగా తేల్చి బాధితులకు న్యాయం జరిగేలా చేయాలని నేను కోరుతున్నాను. అలాగే ఈ యాక్సిడెంట్‌లో చనిపోయిన చింతల బాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాను.

# బీసీలకు ద్రోహం చేస్తున్న బీజేపీ పార్టీ

### - సీపీఎం అధ్వర్యంలో చెన్నూర్‌లో ర్యాలీ

**చెన్నూర్, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):**

మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో 42% బీసీ రిజర్వేషన్లను అడ్డుకొని కుల, మతాల మధ్య చిచ్చు పెట్టుతున్న బీజేపీ పార్టీని తెలంగాణ ప్రజలు నిలదీయాలి అని, సీపీఎం చెన్నూర్ మండల కమిటీ అధ్వర్యంలో బస్టాండ్ నుంచి ర్యాలీ, అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా, డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం ఇచ్చి అనంతరం ర్యాలీ లో పాల్గొన్న బీసీ సంఘాలు, నాయకులు ఈ సందర్భంగా సంకె రవి సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి, బొడెంకి చందు సిపిఎం చెన్నూర్ మండల కార్యదర్శి, అక్కల రాజన్న బీసీ JAC నాయకులు మాట్లాడుతూ... 42% బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్లో చేర్చి చట్ట బద్ధత కల్పించాలని బీజేపీ, మోడీ పైననే బీసీలు ఉద్యమం చేయాలి. బీసీలపై చిత్తశుద్ధి లేని బీజేపీ చెందిన తెలంగాణ ఎంపీ, కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజీనామా చెయ్యాలి. కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి చిత్తుశుద్ధి ఉంటే ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకువెళ్ళాలి, రాష్ట్రంలో అన్ని పక్షాలను కలుపుకొని బీజేపీ, మోడీ ప్రభుత్వంపై పోరాటం చెయ్యాలి, డా.బి ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రాసిన భారత రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను ఆర్ఎస్ఎస్, బీజేపీ లు తమ పుట్టక నుంచి వ్యతిరేకించడం జరుగుతుంది. ఈ సంస్థలు, నాయకులు మను ధర్మాన్ని భారత రాజ్యాంగంగా అమలు చెయ్యలనే ప్రయత్నాలు, కుట్రలు చెయ్యడం జరుగుతుంది అని అందుకే నిరంతరం ప్రస్తుత రాజ్యాంగంపై సామాజికొద్యమ కారులైన డా.బి ఆర్ అంబేద్కర్, జ్యోతి రావు పూలేలపై విమర్శలు చేస్తున్నది. ఆర్ఎస్ఎస్, బీజేపీ ల రాజ్యాంగం అయిన మనుధర్మ శాస్త్రం ప్రకారం బీసీలు, వెలమలు, రెడ్లు పాదాల నుంచి పుట్టిన వాళ్ళు వీళ్లంతా శూద్రులు, అదే విధంగా ఏ కులంలో పుట్టిన మహిళలైన, పేదలైన శూద్రులతో సమానమే శూద్రులకు ఆస్తులు, చదువులు, సంపద, బట్ట, ఇళ్ళు, ఉద్యోగాలు, మంచి జీవితం ఉండ కూడదని ఇవ్వన్నీ ఉంటే ధనవంతులకు ఉచితంగా సేవలు చెయ్యరాని మను ధర్మాన్ని భారత రాజ్యాంగంగా అమలు చెయ్యాలనే కుట్రలు చేస్తున్న ఆర్ఎస్ఎస్, బీజేపీ లు బీసీ లకు రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టపడడం లేదు. పరిపానలో, దేశ సంపదలో బడుగు బలహీనర్గాలకు



చట్టబద్దంగ వాటా దక్క కుండ అడ్డుకుంటూనే, నేడు బీసీ రిజర్వేషన్లకు చట్ట బద్దత రాకుండా, రాజ్యాంగంలో ని 9 వ షెడ్యూల్లో చేర్చకుండ అడ్డుపడి, మళ్ళీ మోసాలి కన్నీళ్లు కార్చుతూ కొంగ జపం చేస్తున్నది. బీసీ రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న ఆర్ఎస్ఎస్, బీజేపీ, మోడీ లపైన ప్రజల తిరుగు బాటు పోరాటంతొనే బీసీ రిజర్వేషన్లకు చట్ట బద్దత వస్తుంది. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం బీసీలకు చట్ట బద్ధమైన రిజర్వేషన్లు రావాలని కోరుకుంటే, కేంద్రంలో, రాష్ట్రంలో అడ్డుకుంటున్న బీజేపీ, మోడీ ప్రభుత్వంపై, రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతి లపై, మోసాలి కన్నీరు కార్చుతూ కుల, మతల మధ్య ఘర్షణలు పెట్టేందుకు కుట్రలు చేస్తూ, బీసీలకు రిజర్వేషన్ల రాకుండా అడ్డుకుంటున్న రాష్ట్ర బీజేపీ పైన పోరాటం చెయ్యాలి, మద్దతు నిచ్చిన, కలిసి వచ్చే పార్టీలను, సంస్థలను కలుపుకొని కేంద్ర బీజేపీ, మోడీ, రాష్ట్ర బీజేపీ పై పోరాటం చెయ్యస్తు తమ చిత్త శుద్ధి ఏమిటో తేల్చుకోవాలి, బీసీ రిజర్వేషన్లకు చట్ట బద్దత వచ్చే వరకు బీసీ ఉద్యమానికి సీపీఎం అండగా ఉంటుందని,




ముందుండి పోరాడుతుంది. అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు సామల ఉమ రాణి, సిడం సమ్మక్క, బోగే నాగ జ్యోతి, బొండ్ల సరిత,రాతిపెల్లి నగేష్, కుందారపు చంద్రన్న, నాయకులు బండారి రాజేశ్వరి, రమాదేవి, సహాన, బండారి శ్రీనివాస్, మహేశ్వరి, అనసూర్య, కొండపర్తి శంకర్, తుమ్మ రేణుక మత్స్యకారుల సంఘం, పాయిరాల రాములు రజక సంఘం జిల్లా కార్యదర్శి, మిడివెల్లి రాజు డి వై ఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు బీసీ జేఏసీ చెన్నూర్ నాయకులు నాగుల మహేష్, ఎర్రోళ్ల సంజీవ్, అరే సంపత్, జి.నగేష్, వీరబోయిన శ్రీనివాస్, వీరాబోయిన నగేష్, అక్కల కిస్టేష్, గంద్రకోట మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

### కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు కార్మిక పోరాటాల ద్వారా గుణపాఠం చెప్పాలి

### కొల్లూరు ఆంజనేయులు సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్

**మోటకొండూరు, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** మోటకొండూరు మండల కేంద్రంలో స్థానిక సిఐటియు ఆఫీసులో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ మోట కొండూర్ మండల నాలుగవ మహాసభ బందెల పోచయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి మహాసభకు ముఖ్య అతిథులుగా సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంఘటిత అసంఘటిత రంగంలో వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని వారి సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందుతుందని కార్మికులను కట్టు బానిసలుగా చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనచట్టాలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు సిఐటియు సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గం హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రానికి పూర్వం నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసే హక్కు ను సమ్మె హక్కును ప్రస్తార్థకంగా చేస్తూ కార్మికుల 8 గంటల శ్రమ కాలాన్ని



12 గంటలకు పెంచుతూ కార్మికులు నష్టం చేసే అనేక అంశాలను లేబర్ కోడ్‌ల రూపంలో తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసత్వంలోకి నెట్టేసిందని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు

రాష్ట్ర ప్రభుత్వం దానికి మద్దతుగా 282 జీవోను తీసుకువచ్చి పది గంటల పని విధానం చేయాలని కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే కుట్ర చేస్తున్నారని వారువారు విమర్శించారు.

వీటికి వ్యతిరేకంగా కార్మికులను ఐక్య పోరాటాలకు సిద్ధం చేయడం కోసంకార్మికుల సమస్యలను చర్చించడం కోసం భవిష్యత్తులో కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. మోటకొండూర్ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ హమాలీ భవన నిర్మాణ అంగన్వాడీ వీబీకే ఆశ ఆటో కార్మికులు డ్రైవర్స్ ప్రభుత్వం పాఠశాల స్లీపర్స్ తదితర రంగాల కార్మికుల సమస్యలపై అలుపులేని పోరాటం నిర్వహిస్తున్నామని వారి సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు ముందు పాత్ర పోషిస్తుందని తెలిపారు

ఈ మండల మహాసభలో పాల్గొన్న వివిధ రంగాల నాయకులు...

సిఐటియు మోటకొండూరు మండల కన్వీనర్ వడ్డేబోయిన మహేందర్ గోసంగి పరమేశ్వర్ గంధ మల్ల నరసింహ మామిడాల మల్లయ్య చీరాల ఉపేందర్ సిహెచ్ రోమన్ అమ్మనబోలు స్వామి వంగపల్లి స్వామి వేముల విట్టల్ రాంపల్లి కిషన్ ఎర్రబెల్లి మల్లేష్ చంద్రకళ యాదమ్మ బొట్ల మైసయ్య లక్ష్మీ నరసింహ అరుణ ఎల్లమ్మ యాదమ్మ మల్లయ్య సర్వయ్య సుదర్శన్ యాదగిరి రమేష్ అంజయ్య సత్తయ్య సురేష్ తిరుమల్ నరసింహ బాబు కనకయ్య శ్రీనివాస్ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 8న రామన్నపేటలో జరిగే సీఐటీయూ జిల్లా 4వ మహాసభలను జయప్రదం

### సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ

**రామన్నపేట, అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య):** రామన్నపేటలో జరిగే జిల్లా మహాసభలకు జిల్లా వ్యాపితంగా ఎంపిక చేయబడిన 400 మంది కార్మిక ప్రతినిధులు పాల్గొంటారని ఈ మహాసభలో రాష్ట్ర , నాయకత్వం పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేశారు. ఐక్యత - పోరాటం నినాదంతో ఆవిర్భవించిన సీఐటీయూ అనునిత్యం కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ..

కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం సీఐటీయూ అని తెలియజేశారు. నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను సజీవ సమాధి చేస్తుందని విమర్శించారు.8 గంటల కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలు చేస్తూ లేబర్ కోడుల్లో పొందుపరిచారని రాష్ట్ర



ప్రభుత్వం దానికి మద్దతుగా 282 జీవోను తీసుకొచ్చి 10 గంటల వరకు పని చేయాలని కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే కుట్ర చేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా కార్మికులను ఐక్య పోరాటాలకు సిద్ధం చేయడం కోసం, కార్మికుల సమస్యలు చర్చించడం కోసం ,భవిష్యత్ పోరాటాల నిర్వహణ కోసం నవంబర్ 08 న రామన్నపేట లో జరిగే సిఐటియు జిల్లా మహాసభల జయప్రదం కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియు భువనగిరి పట్టణ మహాసభ సభలో బాడీని ఎన్నుకోవడం జరిగింది సిఐటియు పట్టణ కన్వీనర్ గా గంధ మల్ల మాతయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది బాడీలో మున్సిపల్ పూదరి రామచందర్ శాంతి కుమార్ లక్ష్మణ్ ఉప్పు కుమారి ఎల్లమ్మ బిల్డింగ్ రంగం నుండి ఉడుత సోములు లక్ష్మీనారాయణ ఆర్టీసీ స్వీపర్లు కవితా ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.




## రైతులు పండించిన పంటను
# దళారులకు అమ్మద్దు

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** సూర్యాపేట మండలంలోని బాలెంలలో ఎన్ డి సి ఎమ్ ఎస్ ఆధ్వర్యంలో ఉప్పుల సందీప్ ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ఏఐసీసీ సభ్యులు, సూర్యాపేట కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గార్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాం రెడ్డి సర్వోత్తం రెడ్డి మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటను, దళారులను



నమ్మి అమ్మవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలన్నారు.

ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలన్నారు.వారితో పాటు ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, బాలెంల గ్రామ కార్యదర్శి, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్ రామసాని రమేష్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, బాలెంల బి ఆర్ ఎస్ నాయకులు మామిడి తిరుమలయ్య, ఐకేపీ సహా నిర్వాహకులు గాలి నాగరాజు, బాలెంల గౌడ సంఘం అధ్యక్షులు గుణగంటి భద్రయ్య, తాడూరి లింగయ్య, ఐకేపీ -2 హమాలీ మేస్త్రీలు పడిదల రాము, పల్స తిరుపతయ్య, ఐకేపీ -1 మేస్త్రిలు ఇరుగు రమేష్, బొడ్డు మహేష్, శింగపంగి మల్లయ్య, వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిన్నాయిపాలెం గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** సూర్యాపేట జిల్లా పరిధిలోని పిన్నాయిపాలెం గ్రామంలో భానుపురి ఎఫ్‌పిఓ (ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదర్ తెరిసా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నార్కెట్ పల్లి కోఆర్డినేటర్ రాజు సార్, మరియు కుశలవ రెడ్డి హాజరై సెంటర్‌ను ప్రారంభించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కొనుగోలు విధానాలు, ఎఫ్‌పిఓల ద్వారా రైతులకు న్యాయమైన ధరకే పంట విక్రయించే అవకాశం కలుగుతోందని పేర్కొన్నారు. రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ స్వాతి, ఎఫ్‌పిఓ డైరెక్టర్స్, సెంటర్ ఇన్‌ఛార్జ్ సురేందర్, అలాగే స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సెంటర్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు
# పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**నల్లగొండ,అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** చెకుముకి సైన్స్ సంబరాలు 2025 పోస్టర్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం తన చాంబర్లో ఆవిష్కరించారు. పాఠశాల స్థాయిలో 8 9 10 తరగతుల విద్యార్థులకు సైన్స్ టెంపర్ ని అవగాహన కల్పించేలా ప్రతి ఏటా జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహణకు సహకరించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక శాస్త్రీయ దృక్పథంతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర




కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఏఎస్పీ మౌనిక, జె వి వి రాష్ట్ర కమిటీ సభ్యుడు వద్ది రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కే. రాఫెల్ తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి టెస్ట్ షెడ్యూలు విడుదల.. తెలుగు ఇంగ్లీషు భాషల్లో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ 7న పాఠశాల స్థాయిలో, నవంబర్ 21న మండల స్థాయిలో, నవంబర్ 28న జిల్లా స్థాయిలో టెస్టులు నిర్వహించబడతాయి. జిల్లా స్థాయిలో మొదటి స్థానం సంపాదించిన పాఠశాలలు డిసెంబర్ 12 నుంచి 14 వరకు కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో పాల్గొంటాయి. అక్కడ శాస్త్రీయ ప్రయోగాలు, సైన్స్ అద్భుత ప్రదర్శనలు, శాస్త్రవేత్తలతో విద్యార్థుల మీటింగులు, సైన్స్ పుస్తక ప్రదర్శన ఉంటాయి. మండల, జిల్లా స్థాయిలో జరిగే పోటీలో పాల్గొన్న విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఇవ్వబడతాయి.

# నవంబర్ 1న ఛలో హైదరాబాద్ దళితులంతా తరలిరావాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ.**

దేవరకొండ, అక్టోబర్28 (వార్తా వేదిక సూర్య): దేశ రాజధానిలో అత్యున్నత న్యాయవ్యవస్థైన సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఇప్పటికీ కేసులు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 1న ఛలో హైదరాబాద్ పేరుతో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ అన్నారు.

కొండ మల్లేపల్లిలోని పాలకేంద్రంలో సోమవారం రాత్రి ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గ సమావేశం ఎదుల్ల ఎల్లయ్య మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి 12 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ గారి స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? అని ప్రశ్నించారు.అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ గారి మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా



చూస్తున్నామని అన్నారు.దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు.అందుకే గవాయి గారిపై దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ గారిపైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు.కానీ 12 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి.నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి.అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి.ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని అన్నారు.చీఫ్ జస్టిస్ గారిపై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1 న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని , ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య మాదిగ చిన్నారులపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు చింతకుంట గ్రామ శాఖ అధ్యక్షులు వసుకుల శ్రీనివాస్ మాదిగ కొండమల్లేపల్లి పట్టణ అధ్యక్షులు ఇద్దయ్య మాదిగ అందుగుల శీను మాదిగ జానయ్య మాదిగ బాలకృష్ణ మాదిగ అజయ్ మాదిగ సాలయ్య మాదిగ రమేష్ మాదిగ పేర్వల మాజీ ఎంపిటిసి వెంకటయ్య మాదిగ శీనన్న మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల పరిరక్షణకు సమరశీల పోరాటాలు చేయాలి

**హమాలిలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి**

**నల్లగొండ,అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** కార్మికుల సంక్షేమం కోరే, హక్కుల చట్టాల పరిరక్షణ కోసం అన్ని రంగాల కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్లో విలేకరుల సమావేశంలో వీరారెడ్డి మాట్లాడుతూ సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో జరిగిన హమాలీ ఫెడరేషన్ జిల్లా మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల చట్టాలను నిర్వీరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దానికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. 8 గంటల పని విధానాన్ని తొలగించి 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల హక్కులు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన 4 లేబర్ కోడ్లను రద్దుచేసి కార్మికుల చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ధ్వజమెత్తారు. చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులు పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్మిక చట్టాలు సక్రమంగా అమలు కాకుండా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని అందులో భాగంగానే కార్మిక శాఖ అధికారులను తనిఖీలు చేయకుండా అడ్డకుంటున్నారని విమర్శించారు. కార్మికులతో చేయించుకుంటున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అగ్రిమెంట్లు, ప్రమాద బీమా లాంటి సంక్షేమ పథకాలు నిర్వీరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు సంఘటితంగా ఉండి సంఘాలు ఏర్పాటు చేసుకొని హక్కుల సాధన కోసం చట్టాల పరిరక్షణ కోసం బలమైన పోరాటాలు చేయాలన్నారు. కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు అండగా ఉంటుందన్నారు.




హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అసంఘటిత రంగంలో పనిచేసే అమాలీలందరికీ పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలం మరియు ఇంటి నిర్మాణానికి రాష్ట్రం ఐదు లక్షలు కేంద్రం ఐదు లక్షలు 10 లక్షలు ఆర్థిక సహకారం అందించాలని కోరుతూ పోరాటాలు నిర్వహించాలని తీర్మానాలు చేయడం జరిగింది అని తెలిపారు

**నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి..**

అధ్యక్షులు డబ్బీకార్ మల్లేష్, ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, తిరుపతి రామ్మూర్తి, అవుట సైదులు, పల్లె నగేష్, గుణగంటి రామచంద్రం, కత్తుల యాదయ్య, కామల్ల గురవయ్య, దుబ్బ బుర్రయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి సలీం, సహాయ కార్యదర్శులు నల్ల వెంకటయ్య, కానుగు లింగస్వామి, మల్లు గౌతమ్ రెడ్డి, జిట్టా నగేష్, రౌండి శ్రీను తాడువాయి రాములు ,ఎడవల్లి ఏసుబ్ ,కోశాధికారి - భీమగాని గణేష్, ప్రచార కార్యదర్శి- ముడావత్ రవి నాయక్

మరో 38 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.

# భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీంలను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వటాన్ని రద్దు చేయాలి

**- ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ**

**నాంపల్లి, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశానికి హాజరై చిన్నపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులపై కన్నేసి కాజేయాలని చూస్తుందని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం, సహజ మరణం,శాశ్విత,పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు




ఇస్తూ జీవో నెంబర్ 12 ను ఇచ్చి 346.36 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేనని ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. లక్షలాది మంది నిర్మాణ రంగా కార్మికుల రెక్కల కష్టంతో పోగుపడ్డ సంపదను కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్‌కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు. అవసరం ఉన్నా లేకున్నా ప్రతి కార్మికుడు పేరు మీద 2వేల 309 ప్రీమియం చెల్లిస్తూ పోతే బోర్డు నిధులు రోజురోజుకు తరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సిఎస్ సి హెల్త్ చెకప్ పేరుతో 450 కోట్లు కాజేశారని అన్నారు. కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్టపరిహారాలు వేల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించి తీరిక ప్రభుత్వానికి అధికారులకు లేదని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, గడువు దాటిన 12 లక్షల కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం చేసే కుట్రలు అపకపోతే పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి పోరాడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సిఐటియు నాంపల్లి మండల కన్వీనర్ ఏదుల సునీత భవనిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య పెయింటింగ్ వర్కర్స్ పిల్లి మోహన్, గొల్లూరి వెంకటేష్, పంగ వెంకటయ్య, వట్టి కోటి వెంకటయ్య, వట్టికోటి కిరణ్,, గడ్డం ఎల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# కపాస్ కిసాన్ యాప్‌తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సభ్యులు బండ శ్రీశైలం**

**నాంపల్లి, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి చందూరు ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన కాపాస్ కిసాన్ యాప్ తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. మంగళవారం చందూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలంటే కేంద్రం కాపాస్ యాప్‌లో రైతు పంట తదితర వివరాలు నమోదు చేయని పక్షంలో కొనుగోలు కేంద్రాలలో పత్తిని కొనుగోలు చేయమని నిబంధన సరైనది కాదన్నారు. యాప్ పై అవగాహన లేని రైతులు ఎలా నమోదు చేసుకుంటారని ప్రశ్నించారు. యాప్ నమోదు నిబంధనతో సంబంధం లేకుండా వ్యవసాయ అధికారి చే టోకన్




ద్వారా పత్తి కొనుగోలు చేసే విధంగా సీసీఐ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు అకౌంటులో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో ఇప్పటికే పత్తి పంట తెగుళ్ల బారినపడి రైతులు నష్టపోయి నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తెగుళ్లతో పత్తి రంగు మారిందన్న సాకుతో ప్రవేటు వ్యాపారులు రైతాంగాన్ని దగా చేస్తారని, సిసిఐ అధికారులు రంగు మారిన పత్తికి సైతం కనీస మద్దతు ధర చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ,తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల గోపాల్, మోగుదాల వెంకటేశం, సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ, సిఐటియు సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు టి.యాదయ్య , రైతు సంఘం కె. నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఈ నెల 29న
# "హలో విద్యార్థి చలో కలెక్టరేట్" ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలి

**-పెండింగ్‌లో ఉన్న ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్" ముట్టడి**

**-బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**

**దేవరకొండ, అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య):** బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఈ నెల 29న "హలో విద్యార్థి చలో కలెక్టరేట్" ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలి అని బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ కోరారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియాంబర్స్



మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్" ముట్టడి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఒక వైపు గురుకుల పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తు మరొ వైపు ఎస్ సి ఎస్ టి బీసీ పేద విద్యార్థులకు ఫీజు రియాంబర్స్ మెంట్ ఇయ్యాక దాదాపు 23 నెలలు డిగ్రీ పూర్తి అయినా విద్యార్థులు పై చదులకు పోవడానికి టీసీ లు ఇయ్యకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుంది అని ఆయన తెలిపారు. 23 నెలలు నుంచి విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో ఉన్నాయి అని ఆయన తెలిపారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడం వల్ల,పై చదువులకు వెళ్ళడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన చెప్పారు.విదేశీ విద్యను అభ్యసిస్తునటువంటి అంబేద్కర్ స్కాలర్ షిప్ ఎస్ సి ఎస్టి, బీసీ జ్యోతిరావు పూలే స్కాలర్ షిప్, మైనారిటీ విద్యార్థులకి గత మూడు సంవత్సరల నుండి పెండింగ్‌లో ఉన్నటువంటి 350 కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పనులు చేసిన తమ మంత్రు లకు బిల్లులు క్లియర్ చెసింది కానీ విద్యాసంస్థ యాజమాన్యం లకు మాత్రం ఫీజురీయింబర్స్మెంట్ బిల్లులు క్లియర్ చేయలేక పోయారు అని ఆయన ఆరోపించారు.పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసె వరకు బిఆర్ఎస్వీ తరుపున పోరాటం ఆగదు అని ఆయన అన్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న 8150కోట్ల ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కపాస్ కిసాన్ యాప్‌తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

## రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

చండూరు, అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య): ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన కాపాస్ కిసాన్ యాప్‌తో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలంటే కేంద్రం కాపాస్ యాప్‌లో రైతు పంట తదితర వివరాలు నమోదు చేయని పక్షంలో కొనుగోలు కేంద్రాలలో పత్తిని కొనుగోలు చేయమని నిబంధన సరైనది కాదన్నారు.

యాప్‌పై అవగాహన లేని రైతులు ఎలా నమోదు చేసుకుంటారని ప్రశ్నించారు. యాప్ నమోదు నిబంధనతో సంబంధం లేకుండా వ్యవసాయ అధికారి చే టోకన్ ద్వారా పత్తి కొనుగోలు చేసే



విధంగా సీసీఐ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు అకౌంటులో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో ఇప్పటికే పత్తి పంట తెగుళ్ల బారినపడి రైతులు నష్టపోయి నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తెగుళ్లతో పత్తి రంగు మారిందన్న సాకుతో ప్రవేటు వ్యాపారులు రైతాంగాన్ని దగా చేస్తారని, సిసిఐ అధికాం లు రంగు మారిన పత్తికి సైతం కనీస మద్దతు ధర చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ,తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల గోపాల్, మోగుదాల వెంకటేశం, సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ, సిఐటియు సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు టి.యాదయ్య, రైతు సంఘం కె. నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

## దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు

భువనగిరి, అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య): హమాలి కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. మంగళవారం భువనగిరిలోని సుందరయ్య భవనంలోని ఆల్ ఆమాలి కార్మికుల వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ వడ్డెబోయిన యాదగిరి జగ్గయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమాలి కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి నాయని ప్రభుత్వాలకు ఆదాయం వచ్చే సివిల్ సప్లై హమాలీ గ్రామీణ అమలు బజార్ అమాలి గోదాం లిక్కర్ హమాలి కార్మికులుగా పనిచేస్తున్నారని ఎలాంటి చట్టాలు హక్కులు లేకుండా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా పెరుగుతున్న ధరలకు అనుకూలంగా రేట్లు పెంచకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని యాక్సిడెంట్లు జరిగిన యాజమాన్యాలు ప్రభుత్వాలు మారిన హమాలి కార్మికుల బతుకులు మారలేదని కార్మిక చట్టాలు కనీస సౌకర్యాలు కల్పించకుండా ఒకపక్క యాజమాన్యాలు మరోపక్క ప్రభుత్వాలు హమాలి కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నాయని వెంటనే ప్రభుత్వాలు



హమాలి కార్మికులకు సంక్షేమ కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని అన్ని మార్కె మార్కెట్లలో ఐకెపి సెంటర్లలో బెల్లం మంచినీళ్ల టెంట్ల సౌకర్యం కల్పించాలని యూనిఫామ్స్ యూనిఫాంసు కార్మిక చట్టాలు అమలు



చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ జిల్లా నాయకులు యాదగిరి నాయకులు అంజయ్య శంకరయ్య నరసింహ రమేషు అంజయ్య బిక్షం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు





# రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి..

## - ఏసిపి మధుసూదన్ రెడ్డి

చౌటుప్పల్, అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య): రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని చౌటుప్పల్ ఏసిపి మధుసూదన రెడ్డి అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం చౌటుప్పలలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్‌లో ఏసిపి మధుసూదనా రెడ్డి రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుసూదన రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యానికి గురవుతున్నటువంటి రక్తం కొనుక్కోలేనటువంటి నిరుపేద ప్రజలకు మనం ఇచ్చే రక్తం వల్ల ఒక ప్రాణం కుటుంబాలు నిలుస్తాయని అన్నారు. ప్రజల రక్షణకై విధినిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులకు రక్తదాన శిబిరం వల్ల నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు తిరందాసు జగన్నాథ్, ట్రస్టు చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, సీఐ మన్మథ కుమార్, జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాస చారి, సిలువేరు మంగయ్య గోశిక కరుణాకర్ ,మోగుదాల రమేష్, ఉప్పు ఆంజనేయులు, కాసుల వెంకటేశం, వేముల నరసింహ, దాచేపల్లి శ్రీనివాస్,కామిశెట్టి చంద్రశేఖర్, పోలోజు రాజు, సూరోజు సత్యనారాయణ చారి, చింతల ప్రభాకర్ రెడ్డి, సంపూర్ణ చారి, చౌటుప్పల్ పోలీస్‌శాఖ సిబ్బంది రక్తదాన దాతలు పాల్గొన్నారు.

**పదవీ విరమణ శుభాకాంక్షలు**



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183



# నేలపట్ల హాస్టల్లో సందర్శించిన మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి

చౌటుప్పల్, అక్టోబర్ 28 వార్తా వేదిక సూర్య

జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం హాస్టల్ నిద్రలో భాగంగా మంగళవారం చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల ఎస్సి హాస్టల్ ను చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ రామ్ రెడ్డి సందర్శించడం మరియు విద్యార్థుల భోజన నాణ్యతను పరిశీలించారు.



అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతను చేతి గోర్లు తీసుకోవాలని, హ్యాండ్ వాష్ చేసుకోవాలని మొదలైనవి చేసుకోవాలని ఆయన విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా హాస్టల్లో వారికిచ్చే ఆహార పదార్థాలను నాణ్యతను పరిశీలించారు. స్టడీ అవర్‌లో పిల్లలకు పాఠాలు చెప్పారు. విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.





# మాజీ ఉపసర్పంచ్ పాక పద్మ-చిరంజీవి దంపతులను సన్మానించిన యాదవ సంఘ నేతలు

## యాదవ సదర్ సమ్మేళన అభినందపూర్వక సన్మానం

చౌటుప్పల్, అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య): పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ లో ఇటీవల నిర్వహించిన యాదవుల సదర్ సమ్మేళనంని, మండల యాదవ సంఘ నాయకుల సహకారంతో విజయవంతం చేసిన ఉత్సవ నిర్వాహకుడు పాక పద్మ-చిరంజీవి దంపతులను యాదవ సంఘం నేతలు ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యాదవ సంఘం ఉపాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘ మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యాదవ సంఘ సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, నల్ల గణేష్ యాదవ్, మల్లన్న గుడి అధ్యక్షుడు ఆవుల యేసు యాదవ్,యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేష్ యాదవ్,గుండెబోయిన వేణు యాదవ్, కడారి ఐలయ్య యాదవ్,ఎర్రసాని విజయ్ యాదవ్,ఎర్రగోని మల్లేష్ యాదవ్, వంటల రవి యాదవ్, మెండే మల్లేష్ యాదవ్, ఎర్ర సాని శేఖర్ యాదవ్, గజ్జి పాండు యాదవ్, ఆవుల మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల ఊర చెరువులో సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

చౌటుప్పల్, అక్టోబర్ 28 (వార్త వేదిక సూర్య): చౌటుప్పల ఊర చెరువులోకి వరద నీరు భారీగా ప్రవహిస్తున్నందున చౌటుప్పల కాంగ్రెస్ పార్టీ మరియు పురప్రముఖులు మంగళవారం చెరువును సందర్శించి హర్షం వ్యక్తం చేశారు అనంతరం పసుపు కుంకుమలతోలి పూలు కొబ్బరికాయలతో గంగమ్మ తల్లిని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు






బత్తుల విప్లవ కుమార్ గౌడ్ ముదిరాజు అధ్యక్షులు అనుమోని గోవింద్ రాజ్ స్థానిక మాజీ కౌన్సిలర్లు కోరుగోని లింగస్వామి బాబా షరీఫ్ సందగల్ల విజయ సతీష్ బొడిగె అరుణ్ బాలకృష్ణ కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా ఎస్.కె జానీ బాబు పాక చిరంజీవి వర్కల రాము గౌడ్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెద్దగొని రమేష్ గౌడ్ పస్తం గంగారం తూర్పునూరు రవి గౌడ్ మలిగే మల్లేష్ తూర్పునూరు లింగస్వామి సంధగల్ల కిరణ్ గౌడ్ మట్టపల్లి శ్రీశైలం మునుకుంట్ల అంజయ్య గోపి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది ప్రమీల అభినందన సభ

నల్లగొండ,అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య): నల్గొండ జిల్లా న్యాయస్థానంలో న్యాయవాదిగా పని చేస్తున్న మామిడి ప్రమీలకు వెల్ ఎడ్యుకేషనల్ అండ్ పీస్ కౌన్సిల్ సంస్థ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసినందుకుగాను మంగళవారం నల్లగొండ బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో అభినందన సభ జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి మాట్లాడుతూ.. ప్రమీల




న్యాయవాద వృత్తి తో పాటు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆమె సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ రావడం అభినందించ దగ్గర విషయమన్నారు. న్యాయవాది ప్రమీల మాట్లాడుతూ..మరింత ఎక్కువగా ప్రజాసేవలో పాల్గొంటానని, అందరి సహాయ సహకారాలతో సమాజ సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎం నాగిరెడ్డి, న్యాయవాదులు ఎం రామచంద్రరావు, పి శ్యాంసుందర్, మల్లెపల్లి ఆదిరెడ్డి, నూకల సంధ్యారాణి, నిమ్మల బీమా ర్జున్ రెడ్డి, జెనిగల రాములు, ఏ శంకరయ్య, నాంపల్లి భాగ్య, నఫీజ్ ఫాతిమా, మామిడి వెంకటేశ్వర్లు, జి జవహర్లాల్, జి వెంకటేశ్వర్లు, పి శేఖర్, ఎం మోహన్ రెడ్డి, వసంతరావు, గీత,గుంటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకి పితృవియోగం

## పరామర్శించి నివాళులు అర్పించిన దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ,అక్టోబర్ 28 (వార్తా వేదిక సూర్య): మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన నేత తన్నీరు హరీష్ రావు తండ్రి అయిన తన్నీరు సత్యనారాయణ ఈరోజు ఉదయాన్నే స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హైదరాబాదులోని వారి స్వగృహంనకు వెళ్లి సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.





# రామాయణ పారితోషికం క్యాన్సర్ బాలలకు విరాళం

## పెద్ద మనసు చాటుకున్న వివేక్ ఒబెరాయ్

బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ తన గొప్పమనసుతో మరోసారి వార్తల్లో నిలిచారు. అగ్ర దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వంలో రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం సినిమాలో రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో కథానాయకుడిగా నటిస్తుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటించబోతుంది. రావణుడిగా యష్ నటిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ విభీషణుడి పాత్రలో నటించబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ పాత్రకు సంబంధించిన పారితోషికంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు వివేక్. 'రామాయణం' సినిమాకు తాను అందుకునే పూర్తి పారితోషికాన్ని విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు వివేక్ ప్రకటించారు. తన జీవితంలో ఏది చేసినా పూర్తి ప్రేమతోనే చేస్తానని చెప్పిన వివేక్ తన పారితోషికాన్ని క్యాన్సర్‌తో పోరాడుతున్న పిల్లల సహాయార్థం విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు. చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రాకు నేను స్పష్టంగా చెప్పాను ఈ సినిమాకు 'నాకు ఒక పైసా కూడా వద్దు'. నేను బలంగా నమ్మే ఒక మంచి కారణం కోసం ముఖ్యంగా క్యాన్సర్ పిల్లల వైద్యం కోసం ఈ మొత్తాన్ని వినియోగించాలనుకుంటున్నాను అని వివేక్ ఒబెరాయ్ వెల్లడించారు.



# ఎప్పుడు చెప్పాలో అప్పుడే చెబుతా...

విజయ్ దేవరకొండతో తన ఎంగేజ్‌మెంట్‌పై నటి రష్మిక ఆసక్తికర సమాధానం చెప్పి తప్పించుకున్నారు. రష్మిక తాజాగా ఓ ప్రెస్‌మీట్‌లో రష్మికను ఓ అభిమాని విజయ్‌తో నిశ్చితార్థం గురించి అడిగారు. దానికి ఆమె ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఎప్పుడు చెప్పాలో అప్పుడే చెబుతాను. ఈ విషయంలో మీకు ఏమనిపిస్తుందో అదే నిజం' అని అన్నారు. ప్రస్తుతం రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా ప్రచారంలో బిజీగా ఉన్నారు. నవంబర్ 7న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియా సమావేశాల్లో పాల్గొంటూ జోష్ పెంచుతున్నారు. తనకెంతో ఇష్టమైన 'డియర్ కామ్రేడ్' గురించి మాట్లాడారు. అలాగే విజయ్‌తో ఎంగేజ్‌మెంట్ పైనా స్పందించారు. సినిమా రిలీజ్ అయినప్పుడు కాకుండా కొన్నేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే ఉపయోగం లేదని ఆమె అన్నారు.



విజయ్ దేవరకొండ, ఆమె జంటగా నటించిన ప్రేమకథా చిత్రం 'డియర్ కామ్రేడ్'. భరత్ కమ్మ దర్శకుడు. 2019లో విడుదలైన ఈ చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఈ సినిమా తమకెంతో ప్రత్యేకమని విజయ్, రష్మిక ఎన్నో సందర్భాల్లో వెల్లడించారు. తాజాగా రష్మిక దీనిపై స్పందిస్తూ.. అప్పుడు ఆదరణ దక్కలేదని.. కానీ, ఇప్పుడు యూట్యూబ్‌లో అందరూ దీని గురించే మాట్లాడుకుంటున్నారని అన్నారు. డియర్ కామ్రేడ్'ను థియేటర్‌లో ఆడియన్స్‌తో పాటు చూశాను. కానీ, మేం ఆశించిన ఫలితం రాలేదు. నా దృష్టిలో ఇప్పటికీ అది ఒక గొప్ప చిత్రమే. ఆ సినిమాకు సంబంధించిన టాక్ బయటకు వచ్చిన తర్వాత కూడా 'దీన్ని ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్ల డానికి మనం ఇంకా ప్రయత్నిద్దాం' అని చిత్ర బృందానికి చెప్పాను. కానీ, అది ఫలించలేదు. ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు ఆ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. సోషల్ మీడియాలో, యూట్యూబ్‌లో 'డియర్ కామ్రేడ్' గురించి పోస్ట్‌లు పెడుతున్నారు. ఇది ప్రేక్షకులకు నచ్చుతుందని నేను అప్పుడు చెబితే ఎవరూ వినలేదు. ఒక సినిమా కోసం దర్శకనిర్మాతలు ఎంతో కష్టపడతారు. దానికి తగిన ఫలితం రాకపోతే నిజంగా బాధగా ఉంటుంది. ఆ సమయంలో ఆదరించకుండా రెండు, మూడేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే బాధగా ఉంటుందని తెలిపారు.

# ఉప్పెన లెవల్లో డ్యూడ్ విజయం

మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు నవీన్ ఎర్నేని, రవిశంకర్ కొత్త దర్శకులకు దన్నుగా నిలుస్తారనే విషయం మరోసారి రుజువైంది. అప్పట్లో వైష్ణవ్ తేజ్, కృతిశెట్టిని హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ 'ఉప్పెన' సినిమాను నిర్మించింది. ఆ మూవీతో బుచ్చిబాబు సానా దర్శకుడిగా పరిచయం అయ్యాడు. కొత్త వాళ్ళతో తీసిన 'ఉప్పెన' సినిమా ఘన విజయాన్ని సాధించింది. ఏకంగా వంద కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. సింగిల్ లాంగ్వేజ్ లోనే ఆ సినిమా ఆ రికార్డ్ ను సాధించడం విశేషం. ఓ కొత్త హీరో, హీరోయిన్ల సినిమా ఆ స్థాయి వసూళ్ళను గతంలో ఎప్పుడూ చేయలేదు. అయితే దానిని నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ సంస్థే ఇప్పుడు అదే రికార్డ్ ను రిపీట్ చేసింది. ప్రదీప్ రంగనాథన్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ 'డ్యూడ్' మూవీని నిర్మించింది. దీపావళి





కానుకగా విడుదలైన ఈ సినిమాతో కీర్తీశ్వరన్ దర్శకుడిగా పరిచయం అయ్యాడు. గతంలో ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించి 'లవ్ టుడే', 'డ్రాగన్' చిత్రాలు మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు 'డ్యూడ్' సైతం చక్కని విజయాన్ని అందుకుని అతనికి హ్యాట్రిక్ ను అందించింది. ఈ సినిమా ఇంతవరకూ వంద కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దాంతో చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సైతం హర్షం వ్యక్తం చేసింది. 'ఉప్పెన' తర్వాత నూతన దర్శకుడితో తాము తీసిన 'డ్యూడ్' సైతం వందకోట్ల గ్రాస్ వసూలు చేయడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లోనూ కొత్త దర్శకులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తామని తెలిపింది.

# అడవిశేష్ డెకాయిట్ ఉగాదికి రిలీజ్

అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్'. తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 2026 ఉగాదిని పురస్కరించుకుని మార్చి 19న ఈ సినిమాని విడుదల చేయనున్నారు. సంబంధిత పోస్టర్‌ను అడివి శేష్ సోషల్ మీడియాలో పంచుకుంటూ.. 'ఈసారి మామూలుగా ఉండదు. ముందుకు వెళ్లడమే తప్ప వెనక్కి చూడాల్సిన అవసరం లేదు' అని క్యాప్షన్ పెట్టారు. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటిస్తున్న తొలి తెలుగు చిత్రమిదే. విభిన్న ప్రేమకథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తొలుత హీరోయిన్‌గా శ్రుతిహాసన్ ఎంపికైన సంగతి తెలిసిందే. కానీ, ఆమె స్థానంలో ఇప్పుడు మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. డిసెంబరు 25న విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం గతంలో వెల్లడించగా.. ఇప్పుడు వాయిదా వేసింది. అడివిశేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రం డెకాయిట్ ముందుగా వచ్చిన వార్తల ప్రకారం క్రిస్మస్‌కు ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. అయితే ఎవరూ ఊహించని విధంగా కొత్త తేదీ ప్రకటిస్తామంటూ తెలిపారు



మేకర్స్. ఈ మూవీని ఉగాది కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. అడివి శేష్, మృణాళ్ ఠాకూర్ జీప్‌లో ఉండగా.. ఈ ఇద్దరూ గన్‌తో శత్రువులను ఎదుర్కొంటూ తమను తాము రక్షించుకుంటున్న కొత్త పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీని సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.



# ఖైదీ మూవీకి 42 ఏళ్లు

అగ్ర కథానాయకుడు చిరంజీవి కెరీర్‌లోని హిట్ సినిమాలు అనగానే గుర్తొచ్చే మొదటి పేరు 'ఖైదీ'. 1983లో విడుదలైన ఈ చిత్రం చిరంజీవిని స్టార్ హీరో చేసింది. 'ఖైదీ' విడుదలై నేటికి 42 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరంజీవి టీమ్ ఓ స్పెషల్ వీడియోను పంచుకుంది. తెలుగు సినిమా చరిత్రలో మార్పు తీసుకువచ్చిన పేరు 'ఖైదీ అని పేర్కొంది. ఈ సినిమా అప్పట్లో సూపర్ డూపర్ హిట్‌గా నిలిచింది. ఇందులో చిరు సరసన మాధవి నటించింది. మిగతా పాత్రల్లో రావుగోపాలరావు, నూతన్ ప్రసాద్, రంగనాథ్, సంగీత తదితరులు నటించారు.

# ఫౌజీ మూవీలో యంగ్ ప్రభాస్‌గా దర్శన్

సూపర్ స్టార్ కృష్ణ చిన్నల్లుడు, మహేశ్ బాబు బావ సుధీర్ బాబు ప్రస్తుతం తెలుగు సినిమా రంగంలో హీరోగా తనకంటూ ఓ గుర్తింపును సంపాదించుకున్నాడు. కృష్ణ చిన్నకూతురు ప్రియదర్శిని భర్త అయిన సుధీర్ బాబు తన కొడుకులనూ సినిమా రంగంలోకే తీసుకొస్తుండటం విశేషం. ప్రియదర్శిని, సుధీర్ బాబు జంటకు ఇద్దరు కొడుకులు. పెద్దబ్బాయి చరిత మానస్. ఇతను గతంలో 'భలే భలే మొగాడివోయ్' చిత్రంలో చిన్నప్పటి నాని గా నటించాడు. అలానే చిన్న కొడుకు దర్శన్ కూడా కొన్ని సినిమాల్లో నటించాడు. 2018లో వచ్చిన 'గూఢచారి'లో చిన్నప్పటి అడివి శేష్ గానూ, 2022లో వచ్చిన 'సర్కారు వారి పాట'లో చిన్నప్పటి మహేశ్ బాబు గానూ దర్శన్ నటించాడు. తాజాగా సుధీర్ బాబు తనయుడు దర్శన్ 'ఫౌజీ' మూవీలో యంగ్ ప్రభాస్ గా నటిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా అతని తండ్రి సుధీర్



బాబు తెలిపాడు. సుధీర్ బాబు నవంబర్ 7న విడుదల కాబోతున్న తన తాజా చిత్రం 'జటాధర' ప్రమోషన్స్ సమయంలో ఈ విషయాన్ని వెల్లడించాడు. ఈ సినిమాలో భారీ సంస్కృత సంభాషణలు ఉన్నాయని, వాటిని చాలా సులువుగా, సునాయాసంగా దర్శన్ చెప్పేశాడని యూనిట్ సభ్యులు అంటున్నారు. 'ఫౌజీ' చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న 'ఫౌజీ'తో ప్రభాస్ సరసన ఇమాన్వీ హీరోయిన్ గా నటిస్తోంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**